జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

NIZAMABAD EDITION

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ 17 మంగళవారం, నవంబర్ 2026 సంపుటి:16 సంచిక :285 వెల:రూ.1/- పేజీలు : 08

RNI No. TELTEL/2010/35558

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



తాళ్లరాంపూర్ లో మల్లన్న ఆలయం ప్రారంభోత్సవం

- ఆలయ అభివృద్ధికి ప్రశాంత్ రెడ్డి చేయూత! - రూ.50 లక్షల నిధులతో ఆలయ పునర్నిర్మాణం..
- శిలాఫలకాన్ని ఆవిష్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి



ప్రజాజ్యోతి ఏర్గట్ల, నవంబర్ 16:

మండలంలోని తాళ్లరాంపూర్ గ్రామలో యాదవుల ఆరాధ్య దైవం మల్లన్న స్వామి ఆలయ అభివృద్ధికి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపారు. ఆలయ పునర్నిర్మాణం, అభివృద్ధి పనుల కోసం రూ.50 లక్షల నిధులు మంజూరు చేయించడంతో ఆలయ అభివృద్ధి పనులు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా సోమవారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించి, మల్లన్న స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మిగతా 2 లో



హరీష్ రావు చేసిన అవినీతిపై

నిగ్గు తేల్చాల్సిందే

- త్వరలోనే బైరవ వాహనంలో రాష్ట్ర వ్యాప్తంగా యాత్ర చేపడుతాం
- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

02

పేదలకు పింఛన్ల భరోసా..

దివ్యాంగులకు ఆధునిక పరికరాలు!

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ధ్యేయం
పోచారం భాస్కర్ రెడ్డి సొంత నిధులతో కృత్రిమ అవయవాల పంపిణీకి శ్రీకారం



02

అర్హులైన ప్రతి ఒక్కరికీ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నాం : ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి

- మోపాల్ మండలంలో 425 మంది లబ్ధిదారులకు చేయూత పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ
- కాంగ్రెస్ ప్రజాపాలనలో పేదల సంక్షేమానికి పెద్దపీట
- ఇప్పటికే నియోజకవర్గంలో 6 వేల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు
- మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం
- రైతులు ధాన్యాన్ని రూ.3 వేల కంటే తక్కువకు విక్రయించవద్దు
- ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు నీటిని పొదుపుగా వినియోగించుకోవాలి



02

జుక్కల్ పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ

- జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర
- ఫిర్యాదులపై తక్షణమే స్పందించి సత్వర న్యాయం అందించాలి.
- ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు
- నేరస్తులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలి.
- బీట్ సిస్టమ్, పెట్రోలింగ్‌ను బలోపేతం చేసి విజిబుల్ పోలీసింగ్ పెంచాలి.
- సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్న జిల్లా ఎస్పీ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 16 (ప్రజా జ్యోతి)

ప్రతిరోజూ ప్రణాళికాబద్ధంగా విధులు నిర్వహిస్తూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి. సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి.యం. రాజేష్ చంద్ర..! జుక్కల్ పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లలోని రికార్డులు, కేసుల దర్యాప్తు, పెండింగ్ కేసులు, సిసిటి ఎన్ఎస్ పనితీరు, స్టేషన్ పరిసరాలు, సిబ్బంది విధుల నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

మిగతా 2 లో

గత పదేళ్లలో కాగితాలకే పరిమితమైన పింఛన్లు: ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి

ఇది మీ ప్రభుత్వం మీకోసమే పనిచేస్తుంది
నిజామాబాద్ రూరల్ మండలంలో 465 మందికి చేయూత పింఛన్ మంజూరు పత్రాల పంపిణీ - ప్రజాపాలనలో అమలు చేస్తున్నాం
దివ్యాంగులకు నెలకు రూ.4,016, ఇతర అర్హులకు రూ.2,016 చొప్పున పింఛన్
గుడిసెలు లేని నియోజకవర్గంగా నిజామాబాద్ రూరల్‌ను తీర్చిదిద్దుతాం
ఈ నెల 19న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం
రైతులు ధాన్యాన్ని రూ.3,000 కంటే తక్కువకు విక్రయించవద్దు..
ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

02



మొదటిపేజీ తరువాయి

జుక్కల్ పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ

ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో జిల్లా ఎస్పీ స్వయంగా మాట్లాడి వారి విధుల నిర్వహణ, ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి ఏవైనా ఇబ్బందులు ఉన్నా, సమస్యలు ఎదురైనా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రతిరోజూ ప్రణాళికాబద్ధంగా విధులు నిర్వహిస్తూ, క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు. విధి నిర్వహణతో పాటు వ్యక్తిగత ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రతిరోజూ నిర్వహించే రోల్‌కాల్‌లో సిబ్బందికి విధుల నిర్వహణ,నేరాల నియంత్రణ, ప్రజలకు మెరుగైన సేవలు అందించే అంశాల పై తగిన సూచనలు ఇవ్వాలని తెలిపారు. రోల్‌కాల్ ను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ సిబ్బందిలో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించాలని సూచించారు.ప్రతి ఫిర్యాదు పై బాధ్యతాయుతంగా స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించాలని, ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి నేరస్తులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్, లాంగ్ పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.నేరాల నియంత్రణలో భాగంగా బీట్ సిస్టమ్‌ను మరింత పటిష్టం చేయాలని, గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తుల కదలికలు, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని తెలిపారు. బ్లూకోల్ట్స్, పెట్రోలింగ్ వాహనాలతో నిరంతరం గస్తీ నిర్వహిస్తూ ప్రజలకు పోలీసుల ఉనికి కనిపించేలా విజిబుల్ పోలీసింగ్ పెంచాలని ఆదేశించారు. ప్రజలకు ప్రజలకు అవసరమగు విషయాలలో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో సమన్వయంతో పనిచేస్తూ మెరుగైన పోలీస్ సేవలు అందించాలని జిల్లా ఎస్పీ గారు సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.ఈ ఆకస్మిక తనిఖీలలో జిల్లా ఎస్పీ తో పాటు బాన్సువాడ డీఎస్పీ విట్టల్ రెడ్డి, బిచ్కుంద సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, జుక్కల్ ఎస్ఐ మురళి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



హరీష్ రావు చేసిన అవినీతిపై నిగ్గు తేల్చాల్సిందే

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 16 (ప్రజాజ్యోతి)

: మాజీ మంత్రి హరీష్ రావు అవినీతిపై నిగ్గు తేల్చాల్సిందేనని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల మరోసారి డిమాండ్ చేశారు. ఆయన చేసిన అవినీతిపై ప్రజాక్షేత్రంలో కొట్లాడటంతో పాటు చట్టపరంగా, న్యాయపరంగా ఉన్న అన్ని మార్గాల ద్వారా పోరాటం చేస్తామని చెప్పారు. సోమవారం నిజామాబాద్ జిల్లా పర్యటనలో ఉన్న ఆమె మీడియాతో మాట్లాడారు. హరీష్ రావు అవినీతికి సంబంధించి అన్ని ఆధారాలను సీబీసీఐడీకి, సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ కు కూడా పంపిస్తామని చెప్పారు. తప్పు చేసిన వారెవరైనా సరే కచ్చితంగా వారికి శిక్ష పడాలన్నదే తమ విధానమన్నారు. ఎల్ నినో కారణంగా రాష్ట్రంలో కరువు పరిస్థితులుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కవిత మండిపడ్డారు. నిన్న ప్రధాని

మొదటిపేజీ తరువాయి

మోడీని కలిసిన ఆయన కనీసం ఈ అంశంపై మాట్లాడకపోవటం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. రాష్ట్రంలో కరువు, రైతుల బాధలు, పంటల పరిస్థితిని ప్రధానికి వివరించి సాయం కోరాలన్న సోయి కూడా సీఎం కు లేదన్నారు. పెండింగ్ లో ఉన్న బీసీ బిల్లు గురించి కూడా ప్రధానితో ప్రస్తావించకపోవటం అన్యాయమని ధ్వజమెత్తారు. ప్రజలకు సంబంధించిన అంశాలను పక్కన పెట్టి కేవలం కాంట్రాక్ట్ లు, కమీషన్ల గురించి మాట్లాడుకున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కరువు మండలాలను ప్రకటించాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో గానీ, తెలంగాణ వచ్చిన తర్వాత గానీ రైతులను పంటలు వేయవద్దని చెప్పిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే అని చెప్పారు. పంటలు వేయకపోతే రైతులకు ఏం పరిహారం ఇస్తారో చెప్పాలన్నారు. ఎకరాకు రూ. 25 వేలు పరిహారం ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు.

. . . త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా బైరవ వాహనంలో యాత్ర

మొదటిపేజీ తరువాయి

ప్రజలకు ఉచిత విద్య,?వైద్యం అందాలన్న సంకల్పంతో ఉందని, అదే విధంగా సామాజిక న్యాయం ప్రతి వర్గానికి అందాలన్నదే తమ అభిమతమని కవిత అన్నారు.పాంచజన్య సంకల్పంలో భాగంగా బైరవ వాహనంలో త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా యాత్ర చేపడతామన్నారు. నిరుద్యోగులను మోసం చేసి కనీసం జాబ్ క్యాలెండర్ కూడా ప్రకటించని కాంగ్రెస్ కు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గట్టి బుద్ది చెప్పాలని కోరారు. ప్రతిపక్షం బీఆర్ఎస్, బీజేపీ లు కాంగ్రెస్ ను ప్రశ్నించకుండా కాలం వెళ్లదీస్తున్నాయని మండిపడ్డారు. ప్రజల్లో చైతన్య శక్తిని నింపేలా తాము కృషి చేస్తున్నామని గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఇంటర్మీడియేట్ బోర్డును రద్దు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం సరికాదని దానిపై మంగళవారం పార్టీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నామని చెప్పారు.

తాళ్లరాంపూర్ లో మల్లన్న ఆలయం ప్రారంభోత్సవం

అనంతరం యాదవ సంఘం సభ్యులతో ఆత్మీయంగా ముచ్చటించారు.ఈ సందర్భంగా యాదవ సంఘం సభ్యులు, ఆలయ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ.. గ్రామంలోని మల్లన్న ఆలయ అభివృద్ధికి రూ.50 లక్షల నిధులు మంజూరు చేయించడంలో ప్రత్యేక చొరవ తీసుకున్న ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ఆధ్యాత్మిక అభివృద్ధికి ఆయన అందించిన సహకారం మరువలేనిదని పేర్కొన్నారు.అనంతరం యాదవ సంఘం సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆలయ అభివృద్ధి పనులు పూర్తికావడంతో గ్రామస్తులు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజా పూర్ణానందం, తాజా మాజీ జడ్పీటీసీ గుళ్ల రాజేశ్వర్, మండల నాయకులు జక్కని మధుసూదన్, తాళ్లరాంపూర్





గ్రామ నాయకులు, కార్యకర్తలు, యాదవ సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఆర్థిక భరోసా..

సంక్షేమ పథకాల అమలే ప్రభుత్వ లక్ష్యం:

ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

ప్రజా జ్యోతి,లింగంపేట్ నంబర్ 16

లింగంపేట్: అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. లింగంపేట్‌లోని జీఎన్ఆర్ గార్డెన్స్‌లో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో లింగంపేట్, ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్ మండలాలకు చెందిన నూతన చేయూత పింఛన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. లింగంపేట్ మండలానికి 643, ఎల్లారెడ్డి మున్సిపాలిటీకి 661, నాగిరెడ్డిపేట్ మండలానికి 480 చొప్పున మొత్తం 1,784 కుటుంబాలకు పింఛన్లు మంజూరయ్యాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.పేదలు, వృద్ధులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.





పేదలకు పింఛన్ల భరోసా.. దివ్యాంగులకు ఆధునిక పరికరాలు!


మొదటిపేజీ తరువాయి

బీర్కూర్, నవంబర్ 16 (ప్రజాజ్యోతి):

పేదల సంక్షేమమే లక్ష్యంగా అర్హులందరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందించేందుకు కృషి చేస్తున్నామని బాన్సువాడ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. బీర్కూర్ గ్రామంలోని మున్నూరు కాపు సంఘం భవనంలో ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను సోమవారం లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పింఛన్ అనేది కేవలం నెలవారీ ఆర్థిక సాయం మాత్రమే కాదని, వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేదలు ఆత్మగౌరవంతో జీవించేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న భరోసా అని పేర్కొన్నారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రజాసేవే తన ప్రాధాన్యతని, పేదల జీవితాల్లో మార్పు తీసుకురావడమే తన లక్ష్యమని అన్నారు.

దివ్యాంగులకు అండగా ప్రత్యేక సేవా కార్యక్రమం

అంగవైకల్యం ఎవరి జీవితానికీ ఆటంకం కాకూడదనే మానవతా దృక్పథంతో దివ్యాంగులకు ఆధునిక కృత్రిమ అవయవాలు, సహాయక పరికరాలు అందించనున్నట్లు పోచారం వెల్లడించారు. ఆర్థిక ఇబ్బందులతో అవసరమైన పరికరాలు పొందలేని వారికి తన చిన్న కుమారుడు పోచారం భాస్కర్ రెడ్డి సొంత నిధులతో లండన్‌లో తయారైన ఆధునిక పరికరాలను అందిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి అర్హులైన దివ్యాంగులకు పరికరాలు పంపిణీ చేస్తామని, త్వరలోనే



శిబిరాల తేదీలను ప్రకటిస్తామని వెల్లడించారు. ఈ సేవా కార్యక్రమం రాజకీయాలకు, ఓట్లకు అతీతమని, కేవలం మానవతా బాధ్యతతో చేపడుతున్నామని పేర్కొంటూ కష్టాల్లో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ ఆర్డీవో రవీందర్ రెడ్డి, బాన్సువాడ పట్టణ, గ్రామీణ, బీర్కూర్ మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, సర్పంచులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నాం : ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి

నిజామాబాద్ రూరల్, ప్రజా జ్యోతి

మోపాల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన చేయూత పెన్షన్ పథకం మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యేకు స్థానిక ప్రజలు, కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మోపాల్ మండలానికి చెందిన 425 మంది లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి మాట్లాడుతూ.. గత పదేళ్లలో కేవలం కాగితాలకే పరిమితమైన పెన్షన్ల పథకాన్ని కాంగ్రెస్ ప్రజాపాలనలో నిజమైన లబ్ధిదారులకు చేరువ చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందన్నారు. పెన్షన్ల పంపిణీలో కొంత ఆలస్యం జరిగినప్పటికీ అర్హులైన ప్రతి ఒక్కరికీ తప్పకుండా పెన్షన్లు అందిస్తామని స్పష్టం చేశారు. దివ్యాంగులకు నెలకు రూ.4 వేల చొప్పున, ఇతర అర్హులైన లబ్ధిదారులకు రూ.2 వేల చొప్పున పెన్షన్లు అందిస్తున్నామని పేర్కొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత

ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందని, అర్హులైన పేద కుటుంబాలకు రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు సన్నబియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తోందని తెలిపారు. రైతులతో పాటు గృహ అవసరాలకు కూడా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని, ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులు సంతోషంగా ఉన్నారని అన్నారు.ఇప్పటికే నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో సుమారు 6 వేల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయించామని, కేవలం మోపాల్ మండలానికే పరిమితం కాకుండా మొత్తం నియోజకవర్గాన్ని గుడిసెలు లేని ప్రాంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని వెల్లడించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎలాంటి రాజకీయ వివక్ష, పైరవీలకు తావులేకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని స్పష్టం చేశారు. రేషన్ కార్డులు, ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం వంటి పథకాలు పార్టీలకు అతీతంగా ప్రజలందరికీ అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఖజానాలోని ప్రజాధనాన్ని తిరిగి ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఖర్చు చేస్తున్నామని పేర్కొన్నారు.

మహిళా సాధికారతకు పెద్దపీట

రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం వడ్డీలేని రుణాలను అందిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.79 వేల కోట్ల వడ్డీలేని రుణాలను మహిళా సంఘాలకు అందించామని పేర్కొన్నారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోనే 150కు పైగా మహిళా సంఘ భవనాలను మంజూరు చేయించామని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ భవనాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, అదనపు తరగతి గదుల నిర్మాణం వంటి కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. విద్య, వైద్యం, మౌలిక వసతుల కల్పనతో గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు.

రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టితో రాష్ట్రంలో రైతులకు పంటల సాగులో మెరుగైన అవకాశాలు కల్పిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రస్తుతం వరి రైతులు పండించిన ధాన్యానికి మంచి ధర లభిస్తోందని, ధాన్యం ధర క్వింటాల్‌కు రూ.3 వేల కంటే తక్కువ కాకుండా ఉండేలా రైతులు జాగ్రత్త వహించాలని సూచించారు. రైతులు తొందరపడి తక్కువ ధరకు ధాన్యాన్ని విక్రయించవద్దని, మరో రెండు రోజుల్లో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు.రైతును రాజు చేయడమంటే కేవలం మాటల్లో చెప్పడం కాదని, వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి వారి కుటుంబాల్లో ఆర్థిక సంతోషం వెల్లివిరిసేలా చేయడమేనని అన్నారుచివరిగా పెన్షన్ మంజూరు పత్రాలు అందుకున్న 425 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గీతా పారిశ్రామిక సహకార కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మోపాల్ మండల అధ్యక్షులు రవి, పార్టీ నాయకులు జలంధర్ రెడ్డి, యాదగిరి, డి ఆర్ డి ఓ పీడీ సాయన్న, మండల ప్రత్యేక అధికారి ప్రసాద్, ఎంపీడీఓ, తహసీల్దార్, సంబంధిత శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

పంట అవశేషాల దహనంతో పర్యావరణానికి ముప్పు.. ప్రత్యామ్నాయ పద్ధతులపై రైతులకు అవగాహన

'ఖేత్ బచావో అభియాన్'లో భాగంగా ప్రత్యేక కార్యక్రమం - వ్యవసాయ యంత్ర పరికరాల వినియోగంపై సూచనలు

కమ్మర్‌పల్లి (ప్రజాజ్యోతి) నవంబర్ 16 :

పంట కోత అనంతరం పొలాల్లో మిగిలే వరి అవశేషాలను కాల్చకుండా ప్రత్యామ్నాయ పద్ధతుల్లో వినియోగించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సూచించారు. 'ఖేత్ బచావో అభియాన్' కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలం లోని బషీరాబాద్ గ్రామం లో రైతులకు పంట అవశేషాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.వరి కోత అనంతరం పొలాల్లో మిగిలే గడ్డి, కొయ్యకాళ్లు, ఇతర పంట అవశేషాలను తగలబెట్టడం వల్ల పర్యావరణ కాలుష్యం పెరగడమే కాకుండా నేలలోని సేంద్రియ పదార్థాలు, ఉపయోగకరమైన సూక్ష్మజీవులు నశిస్తాయని అధికారులు వివరించారు. భూమి సారవంతం తగ్గడంతో పాటు గాలిలో కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యంపై కూడా ప్రభావం పడుతుందని తెలిపారు. అందువల్ల పంట అవశేషాలను కాల్చకుండా నేలలో కలియదున్నడం, సేంద్రియ ఎరువుల తయారీకి వినియోగించడం వంటి ప్రత్యామ్నాయ పద్ధతులను పాటించాలని సూచించారు. రైతులకు అందుబాటులో ఉన్న వ్యవసాయ యాంత్రీకరణ పథకాల గురించి కూడా అవగాహన కల్పించారు. పంట అవశేషాల నిర్వహణకు అవసరమైన ఆధునిక వ్యవసాయ యంత్ర పరికరాలను వినియోగించుకోవాలని తెలిపారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు , స్వయం సహాయక సంఘాలు , సహకార సంఘాల ద్వారా వ్యవసాయ యంత్ర పరికరాల కొనుగోలుకు ప్రభుత్వం సబ్సిడీ అందించే అవకాశాలను వివరించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమలవుతున్న వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా కస్టమ్ హైరింగ్ సెంటర్ల ఏర్పాటుకు ప్రోత్సాహం లభిస్తుందని, గరిష్ఠంగా రూ.20 లక్షల వరకు రాయితీ పొందే అవకాశం ఉందని వివరించారు. ఈ కేంద్రాల ద్వారా రైతులకు డ్రోన్లు, ఇతర ఆధునిక వ్యవసాయ యంత్ర పరికరాలు అద్దెకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.రైతులు పంట అవశేషాలను సంపదగా మార్చుకోవడంతో పాటు నేల ఆరోగ్యాన్ని కాపాడాలని, పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని వ్యవసాయ శాఖ అధికారులు కోరారు. కార్యక్రమంలో ఏఈఓ పద్మ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వాలు మారినా ఆశా వర్కర్ల బతుకులు మారడం లేదు

రూ.18 వేల వేతనం కల్పించాలని కలెక్టరేట్ ఎదుట ఆశా వర్కర్ల ధర్నా

ఇందల్వాయి:(ప్రజా జ్యోతి) నవంబర్. 16

ఇందల్వాయి మండల ఆశ వర్కర్ల ఆవేదన ప్రభుత్వాలు మారుతున్నా ఆశా వర్కర్ల జీవితాల్లో మాత్రం మార్పు రావడం లేదని, చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆశా వర్కర్లు ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కలెక్టరేట్‌ను ఆశ్రయించి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆశా వర్కర్లు మాట్లాడుతూ.. ప్రభుత్వం తమతో నిరంతరం వివిధ రకాల పనులు చేయిస్తూ వెట్టిచాకిరి చేయించుకుంటోందని ఆరోపించారు. ఒకవైపు ఏఎన్ఎంలు, మరోవైపు వైద్యులు, సూపర్‌వైజర్లు వివిధ సర్వేల పేరుతో ఇంటింటికీ పంపిస్తూ పని ఒత్తిడి పెంచుతున్నారని తెలిపారు. ఇంటింటి సర్వేలు, కుష్ఠు వ్యాధి సర్వేలు తదితర పనులన్నీ తమతోనే చేయిస్తున్నారని, పని విషయంలో మాత్రం ఎప్పటికప్పుడు ఒత్తిడి తెస్తున్నారని వాపోయారు.తమకు సరైన వేతనాలు అందించాలని అడిగితే పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. నెలకు రూ.18 వేల వేతనం చెల్లించి తమ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని మాత్రమే ప్రభుత్వాన్ని కోరుతున్నామని స్పష్టం చేశారు. అనారోగ్యంతో ఉన్నా, కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా విధులకు హాజరుకావాలని ఒత్తిడి చేస్తున్నారని, అయితే తమ ఆరోగ్యం గురించి, తమ కుటుంబాల పరిస్థితి గురించి అడిగేవారు ఎవరూ లేరని కన్నీటిపర్యంతమయ్యారు. సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టామని, జిల్లాల వారీగా కలెక్టర్లను కలిసి సమస్యలను వివరించినప్పటికీ సరైన స్పందన లభించడం లేదని అన్నారు. ఇకనైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి ఆశా వర్కర్లకు నెలకు రూ.18 వేల వేతనం అందించి తమ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. తమ సమస్యలను ప్రభుత్వం తీర్చేది ఎప్పుడో వేచి చూడవలసిందే.?



రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో సత్తా చాటిన సత్యశోధక్ విద్యార్థి ప్రదీప్

సిరికొండ, ప్రజా జ్యోతి

కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని గ్రీన్‌ఫీల్డ్ మినీ స్టేడియంలో నవంబర్ 14, 15 తేదీల్లో నిర్వహించిన 12వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ అంతర్ జిల్లాల సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ -- 2026 (అండర్-17 బాలుర విభాగం) పోటీల్లో నిజామాబాద్ జిల్లా జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి ఛాంపియన్‌గా నిలిచింది. ఈ పోటీల్లో సత్యశోధక్ పాఠశాల విద్యార్థి దేగావత్ ప్రదీప్ నిజామాబాద్ జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి తన క్రీడా నైపుణ్యాన్ని చాటుకున్నాడు.జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ప్రదీప్, రాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్‌లోనూ ఉత్తమ ప్రదర్శన కనబరిచి జిల్లా జట్టు విజయంలో కీలక భాగస్వామిగా నిలిచాడు.ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు, బాల్కొండ శాసనసభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి ప్రదీప్ కనబరిచిన అత్యుత్తమ ప్రతిభను అభినందించి ప్రశంసించారు. అలాగే కమ్మర్‌పల్లి సర్పంచ్ శ్రీమతి కొత్తవల్లి హారిక అశోక్ ఛాంపియన్‌షిప్ కప్‌ను ప్రదీప్‌కు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో సాఫ్ట్‌బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సంయుక్త కార్యదర్శి శోభన్‌బాబు, తెలంగాణ సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కాసర్ల నవీన్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. గంగమోహన్ తదితర క్రీడా ప్రముఖులు పాల్గొన్నారు. తమ పాఠశాల విద్యార్థి నిజామాబాద్ జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి రాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్‌లో విజయం సాధించడంలో భాగస్వామి కావడం పట్ల సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రదీప్‌ను ప్రత్యేకంగా అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థి క్రీడా ప్రగతికి ప్రోత్సాహం అందించిన తల్లిదండ్రులతో పాటు, శిక్షణ మరియు మార్గదర్శకత్వం అందించిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు.ఈ విజయం పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రదీప్‌కు అభినందనలు తెలిపారు.



అధికారులు హాజరు.. దరఖాస్తుదారులు కరువు!

ప్రజావాణిపై ప్రజల్లో తగ్గుతున్న నమ్మకం..

సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే!

ఇందల్వాయి, నవంబర్ 16:



ఇందల్వాయి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు హాజరవుతున్నప్పటికీ, దరఖాస్తుదారులు మాత్రం కరువవుతున్నారు. గత రెండు మూడు వారాలుగా అధికారులు గైర్హాజరవుతున్నారనే కారణంతో ప్రజల్లో ప్రజావాణిపై నమ్మకం తగ్గుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణిలో పిటిషన్లు సమర్పించినప్పటికీ, వాటికి సరైన పరిష్కారం లభించకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా పరిస్థితి మారిందని వాపోతున్నారు. పిటిషన్ ఇచ్చినా న్యాయం జరగనప్పుడు మళ్లీ కార్యాలయానికి వచ్చి దరఖాస్తులు ఇవ్వడం ఎందుకనే భావన ప్రజల్లో నెలకొంటోందని అంటున్నారు. అధికారులు ప్రతివారం క్రమం తప్పకుండా ప్రజావాణికి హాజరై ప్రజల సమస్యలను తెలుసుకుని, వచ్చిన దరఖాస్తులపై చర్యలు తీసుకుని పరిష్కారం చూపిస్తే ప్రజలు ఎందుకు వెనుకడుగు వేస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు. అధికారులు హాజరవుతున్నా ప్రజల సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచుకోవడం లేదని విమర్శిస్తున్నారు. ఈ విషయంపై ఎంపీడీవో స్పందిస్తూ.. ఇకపై ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు గైర్హాజరు కాకుండా చూడాలని, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, వారు సమర్పించిన పిటిషన్లను పరిశీలించి బాధితులకు సరైన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరినట్లు తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం ప్రజలకు నిజమైన పరిష్కార వేదికగా మారాలని, కేవలం పిటిషన్లు స్వీకరించడానికే పరిమితం కాకుండా సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

మోర్తాడ్‌లో భక్తిశ్రద్ధలతో శ్రీవారి తిరునక్షత్ర మహోత్సవం

మోర్తాడ్: మోర్తాడ్,నవంబర్16(ప్రజాజ్యోతి):





గ్రామంలో శ్రీవారి తిరునక్షత్ర మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. స్వామివారిని పూలతో అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు.స్వామి వారికి 11 ప్రదక్షిణలతో మొక్కు మొక్కుకుని,స్వామి వారి మొక్కులతో కోరికలు నెరవేరితే ఆ భక్తులు ఈ తిరునక్షత్రం రోజున 108 గిరి ప్రదక్షిణలు చేసి మొక్కు తీర్చుకుంటారు, ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణతో మార్మోగింది. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.విలేజ్ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

బాల్కొండ ముప్కాల్ మండలాల అంతర్ పాఠశాలల క్రీడోత్సవాలు ఘనంగా ప్రారంభం

క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

ముప్కాల్, ప్రజాజోతి నవంబర్ 16

బాల్కొండ,ముప్కాల్ మండలాల అంతర్ పాఠశాలల క్రీడోత్సవాలు సోమవారం ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బాల్కొండ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా పోటీలను అధికారికంగా ప్రారంభించారు.అంతకుముందు క్రీడల కన్వీనర్ గంగారాం, ఆర్గనైజింగ్ సెక్రటరీ కే. ప్రసాద్ ఎమ్మెల్యేకు, ఇతర ప్రజాప్రతినిధులకు ఘనంగా స్వాగతం పలికారు.క్రీడలతో విద్యార్థులకు సమగ్ర వికాసం ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి క్రీడోత్సవాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటి తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని, క్రమశిక్షణను, జట్టుగా పనిచేసే నైపుణ్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.పాల్గొన్న ప్రముఖులు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాయమ్మ శ్రీనివాస్, ఉపసర్పంచ్ చిన్నయ్య, వీడీసీ అధ్యక్షులు ఏలేటి రాజేశ్వర్, కార్యదర్శి శ్రీధర్, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ అలివేణి మంగ, ఏఏపీసీ చైర్‌పర్సన్ పద్మతో పాటు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు పీఈటీలు,ఉపాధ్యాయ సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. క్రీడా పోటీల ప్రారంభంతో విద్యార్థుల్లో ఉత్సాహం నెలకొంది.



ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ ఎదుట సిఐటియు ధర్నా

- సమస్యలు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కు వినతి

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 16 (ప్రజా జ్యోతి) :

ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ఆశా వర్కర్లు కదిలి వచ్చి తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్,?జిల్లా ఉపాధ్యక్షులు ఏ రమేష్ బాబు మాట్లాడుతూ ఎన్నికల కన్నా ముందు కాంగ్రెస్ పార్టీ ఆశా వర్కర్ల సమ్మె శిబిరాలకు హాజరై కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 18 వేల వేతనం ఇస్తామని,ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చే మూడు సంవత్సరాలు అవుతున్న ఆశావర్కర్ల సమస్యలను మాత్రం పరిష్కరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు జరపాలని, అదేవిధంగా రెండవ పిఆర్సి అమలు జరిపే సందర్భంలో ఆశావర్కర్లకు కనీసం 30 వేల వేతనం నిర్ణయించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, అర్హులైన ఆశా వర్కర్లకు ఏఎన్ఎంలుగా ప్రమోషన్ కల్పించాలని,రిటైర్ అయిన ఆశ వర్కర్లకు ఐదు లక్షల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, పెన్షన్ సదుపాయాన్ని కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా చనిపోయిన ఆశావర్కర్లకు అంత్యక్రియల ఖర్చుల కొరకు 50 వేల రూపాయలు చెల్లించాలని, ఇన్సూరెన్స్ సదుపాయాన్ని కల్పించాలని, అదనపు పనులకు అదనపు వేతనాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. నెలనెలా వేతనాలు ఇస్తామని చెబుతున్న ప్రభుత్వం ఆశ వర్కర్లకు గత నెల వేతనం ఇంతవరకు చెల్లించలేదని, ముఖ్యమైన పండుగలు ఉన్నప్పటికీ ఆశా వర్కర్ల వేతనాలు చెల్లించకపోవడం అన్యాయం అని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం పై చర్చలు జరపాలని,లేనియెడల డిసెంబర్ 15 నుండి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె నిర్వహించాల్సి వస్తుందని దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ ధర్నా సందర్భంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ సమస్యలు పరిష్కరించాలని ఆశ వర్కర్లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు సుకన్య, స్వప్న, విజయ, నర్సా, రేణుక, ఇందిరా, భాగ్య, లావణ్య, శాంత తదితరులతో పాటు ఆయా పిహెచ్సి ల ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన సత్యశోధక్ పాఠశాల

ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ జిల్లా విద్యాధికారి దుర్గాప్రసాద్

నేటి బాలలే రేపటి భారత నిర్మాతలు

సిరికొండ,ప్రజా జ్యోతి

సిరికొండ మండల కేంద్రంలోని సత్యశోధ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు బాల్యం ప్రతి ఒక్కరి జీవితంలో మధురమైన దశ. పిల్లల్లోని సృజనాత్మకత, జిజ్ఞాస, ప్రతిభను వెలికితీసి, వారికి ప్రేమ, స్వేచ్ఛ, సమాన అవకాశాలు కల్పించడం మనందరి బాధ్యతని నేటి బాలలే రేపటి భారత నిర్మాతలని మాజీ నిజామాబాద్ జిల్లా విద్యాధికారి ఎన్. వి. దుర్గాప్రసాద్ అన్నారు. భారతదేశ తొలి ప్రధాని,నవ భారత నిర్మాత,భారత రత్న పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 137వ జయంతి, బాలల దినోత్సవాన్ని సత్యశోధక్ పాఠశాలలో ఘనంగా నిర్వహించనైనది. మొదటగా ప్రిన్సిపల్ ఆర్ నర్సయ్య జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించినైనది. ముఖ్య అతిథిగా మాజీ నిజామాబాద్ జిల్లా విద్యాధికారి ఎన్. వి. దుర్గాప్రసాద్ విచ్చేయడమైనది. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రతి చిన్నారి కలను గౌరవిస్తూ, జ్ఞానం, మానవీయ విలువలు, ఆత్మవిశ్వాసంతో కూడిన ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్నదే ఉపాధ్యాయుల లక్ష్యమని తెలిపారు. చిన్నారులకు రెక్కలు తొడిగి, వారి విజయాలతో లోకమంతా వెలుగులు నింపాలని పిలుపునిచ్చారు. విద్యార్థులను తమ స్వంత పిల్లలుగా భావించి ఓపికతో విద్యాబుద్దులు నేర్పిస్తున్న ఉపాధ్యాయులు, గ్రామీణ విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దుతున్న పాఠశాల యాజమాన్యం అభినందనీయులన్నారు. ఈ సంధర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు బహుమతులను ప్రదానం చేయనైనది.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అహుతులను విశేషంగా ఆకర్శించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొనడమైనది



మిషన్ అవార్డుల ప్రదానోత్సవంలో మోర్తాడ్ సీనియర్ రిపోర్టర్ షాదిక్‌కు బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు

మోర్తాడ్,నవంబర్16(ప్రజాజ్యోతి):

తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ పదో వార్షిక సర్వసభ్య సమావేశం, మిషన్ అవార్డుల ప్రదానోత్సవం బుధవారం హైదరాబాద్ ఘనంగా నిర్వహించారు. ప్రపంచ ఉర్దూ దినోత్సవం, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో ఉర్దూ జర్నలిస్టులు, ప్రతినిధులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ, కల్వకుంట్ల కవిత, మాజీ ఎమ్మెల్యే హుస్సేన్ ఖురేషీ తదితర ప్రముఖులు హాజరయ్యారు. పాత్రికేయ రంగంలో విశేష సేవలందించిన జర్నలిస్టులను మిషన్ అవార్డులతో సత్కరించారు.ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రానికి చెందిన సీనియర్ రిపోర్టర్ షాదిక్‌కు బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు లభించింది. తెలంగాణ వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మత్ ఉల్లా హుస్సేన్ చేతుల మీదుగా ఆయన అవార్డును అందుకున్నారు. మోర్తాడ్ ప్రాంతానికి చెందిన జర్నలిస్టుకు రాష్ట్రస్థాయి గుర్తింపు లభించడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.



కోటగిరి శివారులో 132 సర్వే నంబర్లలో 32 గుంటల భూమి తక్కువ వచ్చిందని కోటగిరి లో నిర్వహిస్తున్న ప్రజావాణిలో తనయుడు దరఖాస్తు చేశారు


- అట్టి భూమి ఆమె కబీజాల లోనే ఉంది - ధరణి వచ్చిన తర్వాత ఈ భూమి ఆన్లైన్లో ఎగిరిపోయింది.

- ఈ భూమిని తిరిగి ఆన్లైన్లో పొందుపరచాలని ప్రజావాణిలో దరఖాస్తు చేశారు.

కోటగిరి, నవంబర్ 16, ప్రజా జ్యోతి.

కోటగిరి మండలంలోని వడ్డే వీరమని తండ్రి పేరు లింగయ్య కోటగిరి గ్రామంలో కోటగిరి శివారులో 132 సర్వే నంబర్లు ఇట్టి భూమిని అన్నదమ్ములు కలిసి కొనిచ్చి రిజిస్ట్రేషన్ చేసి డాక్యుమెంట్లు అమ్మకంతా చేశారు. మొత్తం భూమి ఒక్క ఎక్కిరం 15 గుంటలు. ధరణి రాకముందు పాత పహానిలో వడ్డే వీరమని తండ్రి లింగయ్య అనే పేరు మీద ఒకేకరం 15 గుంటలు భూమి కలదు ధరణి వచ్చిన తర్వాత ఆ భూమి 23 గుంటలు సాదాభాయి క్రింద కొత్త పాస్తా పుస్తకాన్ని అందించారు ఈ భూమి 2001 గంజి రాములు అనే వ్యక్తి దగ్గర కొనుగోలు చేసిన డాక్యుమెంట్లు కూడా కలవు. ధరణి వచ్చినప్పుడు గ్రామస్థాయి రెవెన్యూ అధికారుల లోపం వల్ల ఇది జరిగిందని అనుకుంటున్నారు. ఆన్లైన్ దరఖాస్తు దరఖాస్తు తరుణ భూమి ఎంత ఉందో తెలియక ఇష్టానుసారంగా వ్యవహరించి విచ్చలవిడిగా ఒకరు భూమిని ఒకరిపై ఎక్కించి ప్రజలకు ఇబ్బంది పెట్టారు ఇప్పుడు కూడా ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని రోజులు ఆన్లైన్లో కూడా మూసి వేయడం జరిగింది. ధరణి వచ్చినప్పటి నుండి తాసిల్దార్ కు కలవడం జరిగింది అప్పుడు ఆన్లైన్లో బంద్ ఉన్నాయి కనుక ఏం చేయమన్నాడు తర్వాత నిజాంబాద్ కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి అక్కడ ప్రజావాణిలో కలెక్టర్ గారికి విన్నవించగా మీ భూమి ఎక్కడికి పోదు మీ భూమి తిరిగి వస్తుందని అప్పట్లో ఉన్న కలెక్టర్ హామీ ఇచ్చారు. కోటగిరి గ్రామంలో వీఆర్ఏలు. ఆర్ ఐ, రెవెన్యూ సిబ్బంది, పలుమార్లు సర్వే చేసి , భూమిని నిర్ధారించారు ఫోటోలు కూడా తీసుకున్నారు. ఇంతవరకు కూడా భూమి ఆమె పేరుమీద కాలేదు. ఇప్పుడు ఆమె ఆరోగ్య పరిస్థితి బాగాలేదు అందువల్లనే జూన్లో కూడా నిజాంబాద్ జిల్లా కలెక్టర్ గారికి వివరించగా ధరణి వాళ్ళని పిలిపించి ఈ సమస్య గురించి అడిగి వివరాలు తెలుసుకున్నారు ధరణి వాళ్ళు మాకు తెలియజేయడం జరిగింది ఇక్కడ మాకు భూమి ఎక్కెస్ లో కనిపిస్తుంది కోటగిరి తాసిల్దారు అక్కడి నుంచి రాసి పంపిస్తే మీకు కొత్త పాస్బుక్ వస్తుందని వారు క్లియర్గా తెలియజేశారు. మేము గతం జూన్లో నిజాంబాద్ ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా నెల రెండు నెలల లోపల మీ యొక్క భూమి పట్టా పాస్ బుక్ చేతికి వస్తుందని వారు తెలిపారు. కోటగిరి మండల కేంద్రంలో తాసిల్దార్ కు ఎన్నిసార్లు కలిసిన సరైన సమాధానం చెప్పడం లేదు రేపు మాపు అని తిప్పుతున్నాడు ఇది పెద్ద సమస్య కాదు ఇట్టి భూమిపై అనేకమార్లు సర్వే నిర్వహించారు. ఈ విధంగా పది సంవత్సరాల సర్వే చేస్తున్న ఇంతవరకు కొలిక్కిరాని భూమి, ఇప్పుడు ఏం చేయాలో తెలియక కోటగిరిలో ప్రజావాణిలో నిర్వహించిన కార్యక్రమంలో ఫిర్యాదు చేయడం జరిగింది ఇప్పటికైనా పాసుబుక్కుని నాకు ఈ పిచ్చ గలరని మనవి చేసుకోమన్నారు ధరణి వచ్చిన తర్వాత 23 గంటలు మాత్రమే అది సాదాభాయ్ నామ కింద రావడం జరిగింది మిగతా 32 గంటల భూమి కొత్త పాసుబుక్కులో ఎంట్రీ కావాల్సింది అది కూడా సాదా బయ్ నామ కింద రావడం శోచనీయం పెట్టు భూమి స్వయంగా వేరొకరి దగ్గర నుండి కొనుగోలు చేసిన భూమి ఇట్టి భూమి పట్ల రిజిస్ట్రేషన్ చేసిన డాక్యుమెంట్స్ ఉన్నాయి. ఎమ్మార్వో ఇచ్చిన ఆర్డర్ కాపీ కూడా ఉంది. పాత పాస్ బుక్కులో రెండుట్లో ఒక ఎకరం 15 గుంటల భూమి ఉన్నట్లు నిర్ధారణ కూడా బుక్కులు ఉన్నాయి. ఇట్టి భూమి వడ్డే వీరమని తండ్రి లింగయ్య గ్రామం కోటగిరి, తండ్రి చనిపోయాడు ఆమె భర్త కూడా చనిపోయాడు యాక్సిడెంట్లు, ఆమెకు దిక్కు ఎవరూ లేక అన్నదమ్ములు తండ్రి కలిసి కొన్ని ఆమె పేరు మీద డాక్యుమెంటన్ చేయించి ఇచ్చినారు ఇప్పుడు ఆర్టీభూమి ధరణిలో 23 గుంటలు చూపీయడం సిగ్గుచేటు ఇంకా 32 గుంటల భూమి సరిచేసి మొత్తము ఒక ఎకరం 15 గంటల పుస్తకాన్ని అందించగలరని ఆమె కోరుచున్నారు. ఆమె పెళ్లయిన తర్వాత పేరు కూడా మారింది అక్కడివారు పేరు కలిసి రాక గొర్రె గౌతమ్ అని పేరు పెట్టుకున్నారు. చదువుకున్న సర్టిఫికెట్లు వడ్డే వీరమని తండ్రి లింగయ్య, గ్రామము కోటగిరి అని ఉన్నాయి పెళ్లి పత్రిక కూడా ఉంది పెళ్లి పత్రికల్లో కూడా వడ్డే వీరమని బ్రాకెట్లో అలియాస్ గౌతమణి పేరు పెట్టడం జరిగింది ఆ పెళ్లి కార్డును కూడా జత చేసి ఇచ్చాము దాని ద్వారానే 23 గుంటల భూమి ఆన్లైన్లోకించారు మిగతా 32 రూపాయల భూమిని మర్చిపోయారు. ఇట్టి భూమి కోసమే పోరాటం చేస్తున్నాము కలెక్టర్ చుట్టూ పది సంవత్సరాల నుంచి తిరుగుతున్నాము ఇంతవరకు న్యాయం జరగడం లేదు ఇప్పుడు న్యాయం జరుగుతుందని కోరు కుంటున్నాం.





నవం బర్ 16న కోటగిరి ప్రజావాణిలో దరఖాస్తు చేయగా ఈ సమస్యను సాల్వ్ చేస్తామని హామీ ఇచ్చారు సమస్యలు కాకపోతే మల్లి కలెక్టర్ దగ్గరికి వెళ్తామని తెలియజేశారు.

సిరికొండలో ప్రజావాణికి రెండు ఫిర్యాదులు, ఎంపీడీవో మహమ్మద్ రఫీ అహ్మద్

సిరికొండ, ప్రజా జ్యోతి



సిరికొండ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణికి రెండు ఫిర్యాదులు అందినట్లు ఎంపీడీవో రఫీ హమ్మద్ తెలిపారు వీటిలో పంచాయతీ రాజ్ శాఖ సంబంధించిన ఒక ఫిర్యాదు, పోలీస్ శాఖకు సంబంధించిన మరో ఫిర్యాదు అందినట్లు ఆయన వెల్లడించారు ప్రజల సమస్యల నీకోసం అనే కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు అందిన దరఖాస్తులు సంబంధిత అధికారులు పరిశీలించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవీందర్ రావు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు

గడ్కోల్ గ్రామంలో ఆదివాసి నాయకపోడు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా భీమన్న జాతర ఉత్సవాలు

సిరికొండ, ప్రజా జ్యోతి

సిరికొండ మండల కేంద్రంల గడ్కోల్ గ్రామంలో ఆదివాసీ నాయకపోడు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా భీమన్న జాతర ఉత్సవాలు నిర్వహించారు ఉత్సవాల్లో భాగంగా ఉదయం నాలుగు గంటలకు అగ్నిగుండం కార్యక్రమం నిర్వహించారు ఎదురు కోళ్ల కార్యక్రమం నిర్వహించి స్వామివారి కల్యాణం నిర్వహించారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకపోడు సంఘం సభ్యులు కర్నాల రాజు, ఉప్పరినరేష్ , కస్తూరి సాగర్, జంగలిలింగం, కర్రాల ప్రభు , ఉప్పరి నవీన్,చిలుక ఎంబీర్, చిన్ని, కస్తూరి వంశీ, ఉప్పరి ప్రశాంత్, జంగలి రాజు, సంఘ సభ్యులు మహిళలు ఇతర గ్రామాలనుంచి వచ్చిన ఆదివాసీ కులస్తులు గ్రామస్తులు పాల్గొన్నారు



జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బాలికల భద్రతపై షీ టీమ్స్ అవగాహన

ఈవ్ టీజింగ్, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి- షీ టీం ప్రతినిధులు

ప్రజా జ్యోతి,ఏర్గట్ల, నవంబర్ 16:

మండలంలోని తడపాకల్ జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో షీ టీమ్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మహిళల భద్రత, బాలికల రక్షణ, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా షీ టీమ్స్ ప్రతినిధులు విష్ణోష్, సుకన్య మాట్లాడుతూ ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్, మహిళలపై వేధింపులు, బాలికల భద్రతకు సంబంధించిన పలు అంశాలను వివరించారు. మహిళలు, బాలికలు వేధింపులకు గురైనప్పుడు భయపడకుండా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100, 112 లేదా 8712659795 నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జావిద్, ఉపాధ్యాయులు గంగాధర్, సుధాకర్, చక్రపాణి, దేవానంద్ గౌడ్, భూపతి, కృష్ణప్రసాద్, రాములు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల్లో భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠాలు బోధన

మెండోరా, ముప్కాల్ ప్రజాజోతి నవంబర్ 16

మెండోరా మండలం బుస్సాపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రలను పోషిస్తూ తరగతి గదిలో పాఠ్యాంశాలను వివరించడం, ప్రశ్నలు అడగడం, తోటి విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయడం వంటి కార్యక్రమాల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓ. రమేష్ మాట్లాడుతూ.. ఇలాంటి వినూత్న కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, వాక్చాతుర్యం, బోధనా నైపుణ్యాలు పెంపొందుతాయని తెలిపారు. విద్యార్థులు స్వయంగా పాఠాలు బోధించడం వల్ల పాఠ్యాంశాలపై మరింత పట్టు సాధించడంతో పాటు, ఇతరులకు వివరించే సామర్థ్యం పెరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత, అరుంధతి, నవనీత తదితరులు పాల్గొన్నారు.




పోలీసు ప్రజావాణి కార్యక్రమానికి 43 ఫిర్యాదులు

- స్వీకరించిన పోలీస్ కమిషనర్ సాయిచైతన్య

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 16 (ప్రజాజ్యోతి) :

నిజామాబాద్ పోలీసు కమిషనరేట్ లో నిర్వహించిన పోలీసు ప్రజావాణి కార్యక్రమానికి 43 ఫిర్యాదులు అందాయి. వీటిని పోలీసు కమిషనర్ సాయిచైతన్య స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల ఎస్ఐ, సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి?పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని సీపీ తెలిపారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు.



శ్రీకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆకుల కొండూర్ ప్రాథమిక పాఠశాలకు గ్రీన్ బోర్డుల విరాళం

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 16 (ప్రజాజ్యోతి) :

శ్రీ కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆకుల కుండూరు ప్రాథమిక పాఠశాలకు నాలుగు గ్రీన్ బోర్డులను అందజేశారు. దీని విలువ సుమారు రూ. 10 వేల వరకు ఉంటుందని అన్నారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, తరగతి గదుల్లో డస్ట్-లెస్ బోర్డులు ఉండాలనే ఉద్దేశంతో గ్రీన్ బోర్డులను పాఠశాలకు అందించించామన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు రమేష్, ఇతర ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరికీ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



జిజిహెచ్ లో బతుకమ్మ ఆడుతూ కార్మికుల నిరసన

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 16 (ప్రజా జ్యోతి) :

ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఐదవ రోజు నిరసనలో భాగంగా జిహెచ్ లో పనిచేస్తున్న కార్మికులు బతుకమ్మ ఆడుతూ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి వై.ఓమయ్య, తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పి.సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రిలలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచాలని, నిజామాబాద్ జిజిహెచ్ ను వెయ్యి పడకలకు పెంచి శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ సిబ్బందిని పెంచడంతో పాటు జాతీయ, పండుగ, ఆర్ధిత సెలవులు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు భాగ్యలక్ష్మి, కవిత, స్వరూప, భారతి, అనురాధ, సావిత్రి, నరసయ్య, సాయి, లాలు, శానిటేషన్ పేషంట్ కేర్ సిబ్బంది పాల్గొన్నారు.



మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికుల పిఎఫ్, ఇన్సూరెన్స్ పెన్షన్స్ స్కీం డబ్బులు చెల్లించాలి

- బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ దండి వెంకట్

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 16 (ప్రజా జ్యోతి) :

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తూ గత నాలుగు సంవత్సరాల క్రితం మరణించిన పలువురు ఔట్‌సోర్సింగ్ కార్మికుల కుటుంబాలకు చట్టబద్ధంగా రావాల్సిన ప్రావిడెంట్ ఫండ్(పీఎఫ్), ఉద్యోగుల రాష్ట్ర బీమా (ఈఎస్ఐ), పెన్షన్ స్కీమ్ తదితర ఆర్థిక ప్రయోజనాలు అందించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. తమ కుటుంబాల పోషణ కోసం జీవితాంతం కష్టపడి పనిచేసిన కార్మికులు మరణించిన తర్వాత, వారి కుటుంబాలకు ఆర్థిక భరోసాగా అందాల్సిన చట్టబద్ధమైన ప్రయోజనాలు కూడా అందకపోవడంతో బాధిత కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా బాధిత కుటుంబ సభ్యులు తమకు రావాల్సిన హక్కుల కోసం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం చుట్టూ, పీఎఫ్ కార్యాలయం చుట్టూ తిరుగుతూనే ఉన్నారన్నారు. అయినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడం సంబంధిత అధికారుల అలసత్వానికి, నిర్లక్ష్యానికి నిదర్శనంగా కనిపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అత్యంత పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు చెందిన బహుజన కార్మిక కుటుంబాలు తమ కుటుంబ పెద్దలను కోల్పోయి ఒకవైపు ఆర్థిక ఇబ్బందులతో,మరోవైపు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగలేక తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారు. తక్షణమే జోక్యం చేసుకొని సంబంధిత అధికారుల నిర్లక్ష్యంపై విచారణ జరిపించి బాధిత కుటుంబాలకు రావాల్సిన పీఎఫ్, ఈఎస్ఐ? పెన్షన్ తదితర ప్రయోజనాలను వెంటనే అందించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిఎల్ టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. సిద్ధి రాములు, బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. రాజేందర్, జిల్లా గౌరవ అధ్యక్షురాలు సబ్బని లత, బిఎల్ టీయూ జిల్లా అధ్యక్షులు కె.మధు, నగర నాయకులు హైమద్ ఉసేన్, మృతి చెందిన కార్మికుల కుటుంబ సభ్యులు రేఖా, వసంత, కీర్తనా, శ్యామల, అనుషా, మత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



మంచినీటి సమస్య పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కి వినతి

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 16 (ప్రజా జ్యోతి) :

నాగారం 50 క్వార్టర్స్ రాజీవ్ గృహకల్ప అపార్ట్ మెంట్ లో మంచినీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి బెజ్జం సుజాత మాట్లాడుతూ రాజీవ్ గృహకల్ప అపార్ట్ మెంట్స్ లో బిల్డింగ్ లోకి సరఫరా చేసే బోరు రిపేర్ అయ్యి దాదాపు 6 నెలలు కావస్తోందని, ఈ ఆరు నెలల కాలంలో మేము సొంతింటివాళ్లం మాకు అపార్ట్ మెంట్ ప్రభుత్వం కేటాయించిందని మేము కమిటీ సభ్యులు అని చెప్పుకుంటూ ప్రతి కుటుంబానికి 500 రూపాయలు వసూలు చేశారన్నారు. దాదాపు 40 నుంచి 50 కుటుంబాలు అడిగిన ప్రతిసారి ఇవ్వడం జరిగింది కానీ ఇప్పటివరకు మోటార్ రిపేర్ కాలేదని, మంచినీటి సమస్య తీరలేదని, తాము ఓనరలమని చెలామణి అవుతున్న కొంతమంది రాత్రి పూట 11 గంటల నుంచి 3 గంటల వరకు ఇండ్లలోకి పైపులు వేసుకొని నీళ్లు పట్టుకుంటున్నారన్నారు. మిగతా వారికి వారానికి ఒక్కరోజు అది వాళ్లకు నచ్చిన సమయంలో బోర్ వదిలి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఇబ్బందులు తట్టుకోలేక ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తూ బెదిరిస్తున్నారని కాబట్టి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. మున్సిపల్ అధికారులు స్పందించి మంచినీటి సమస్య శాశ్వత పరిష్కారం చేయాలని, బోర్ రిపేర్ చేసి బిల్డింగ్ లోకి సరఫరా అయ్యే నీటిని వదలడానికి మున్సిపల్ నుంచే ఒక వ్యక్తిని కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని యెడల రానున్న రోజుల్లో మంచినీటి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు మున్సిపల్ ఆఫీస్ ఎదుట ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు రేణుక, లలిత, గంగాధర్, శ్రీదేవి, జుబేర్, శివ, సురేష్, బాబురావు, మంజుల, పుష్ప, పటాన్, ఫారుక్ తదితరులు పాల్గొన్నారు.



కోటగిరి ఇంటి బకాయిలు చెల్లించి గ్రామాభివృద్ధికి తోడ్పడండి

- గ్రామ సర్పంచ్. బర్ల మధుకర్

కోటగిరి, నవంబర్ 16, ప్రజా జ్యోతి.

మండల కేంద్రంలోని పోచారం కాలనీలో ఇంటి పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్ తెలిపారు. సోమవారం పోచారం కాలనీలో ఇంటి బకాయిలు చెల్లింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమమును ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు తమ ఇంటిబకాయలు సకాలంలో చెల్లించి గ్రామాభివృద్ధికి తమ సహకారాన్ని అందించాలన్నారు. గ్రామ ప్రజలకు తాగునీరు,విద్యుత్, పారిశుద్ధ్యం ఇతర సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ ,సమస్యలను సత్వరమే అధికారులతో చర్చించి పరిష్కరిస్తానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పోచారం కాలనీవాసులు పాల్గొన్నారు.



నేడు నూతన పెన్షన్లు పంపిణీ

- రాష్ట్రవ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి.

- రాష్ట్రఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజ్ చేతుల మీదుగా... కొత్త పెన్షన్ల పంపిణీ.

కోటగిరి, నవంబర్ 16, ప్రజా జ్యోతి.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన పెన్షన్ల ముహూర్తం ఖరారైంది మంగళవారం నూతన పెన్షన్లను నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి , అగ్రో చైర్మన్ కాసుల బాలరాజ్ చేతుల మీదుగా పొతంగల్ మండల కేంద్రంలో పంపిణీ చేస్తున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎజాజ్ ఖాన్ స్పష్టం చేశారు.ఇట్టి కార్యక్రమానికి మాజీ తాజా ప్రజా ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన పత్రిక ముఖంగా తెలియజేశారు.

గొల్లపల్లిలో వి.బి.జి. రామ్ జీ పథకం కింద కాలువ పనులు ప్రారంభం

గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యత

- సర్పంచ్ కిషన్ యాదవ్

కామారెడ్డి ప్రతినిధి, నవంబర్ 16 (ప్రజాజ్యోతి)

రామారెడ్డి మండలం గొల్లపల్లి గ్రామంలో గ్రామ అభివృద్ధిలో భాగంగా వి.బి.జి. రామ్ జీ పథకం కింద ఊరి కాలువ పనులను ప్రారంభించారు. గ్రామంలోని స్మశాన వాటిక వద్ద చేపట్టనున్న కాలువ పనులకు గ్రామ సర్పంచ్ కిషన్ యాదవ్, ఉపసర్పంచ్ మర్రి మధు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గొల్ల రాజమణి, మర్రి ప్రభాకర్‌తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



కార్మికులకు కనీస పెన్షన్ రూ.9 వేలకు పెంచాలి

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 16 (ప్రజా జ్యోతి) :

కార్మికులకు ఇచ్చే నెలవారి పెన్షన్ 9 వేలకు పెంచి ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (టీయూసిఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ పీఎఫ్ కమిషనర్ రాహుల్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.రాజేశ్వర్, ఎం.వెంకన్న లు మాట్లాడుతూ వివిధ పరిశ్రమలలో పనిచేసే కార్మికులు వృద్ధాప్యంలో జీవనం గడపటానికి ఉపయోగపడే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 1952 సంవత్సరంలో ప్రావిడెంట్ ఫండ్ చట్టాన్ని అమలులోకి తెచ్చిందన్నారు. దీనికి అనుబంధంగానే 1971 లో ఫ్యామిలీ పెన్షన్స్ స్కీం, 1976 ఈడిఎల్ఐ స్కీములను పొందుపరిచారన్నారు. 2005 తరువాత పెన్షన్ కు దరఖాస్తు చేసిన కార్మికులకు నెలకు 200 రూపాయల లోపే పెన్షన్ వచ్చేదన్నారు. దీనితో దేశవ్యాప్తంగా కార్మికులు కార్మిక సంఘాలు నెలకు కనీస పెన్షన్ 3000 గా ఇవ్వాలని పెద్ద ఎత్తున ఆందోళనలు చేశారన్నారు. ఫలితంగా 2014 సంవత్సరంలో నాటి యూపిఏ ప్రభుత్వం కనీస పెన్షన్ నెలకు 1000 రూ. పెంచుతూ అమలు చేసిందన్నారు. అయితే ఈ పెంపు జరిగి 12 సంవత్సరాలు అయిందని పెరుగుతున్న ధరలకు జీవన వ్యయానికి అనుగుణంగా కనీస పెన్షన్ పెంచాలని కార్మికులు కార్మిక సంఘాలు ఆందోళనలు చేస్తున్నారన్నారు. కానీ నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం కార్మికుల డిమాండ్ ను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, జీవన వ్యయాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం కార్మికులందరికీ మినిమం పెన్షన్ నెలకు 9000 రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని, రద్దు చేసిన రిటర్న్ ఆఫ్ క్యాపిటల్ (ఆర్ వోసి)ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈనెల 19న డిల్లీలో జరిగే కేంద్ర ఈపీఎఫ్ఓ ట్రస్టీ బోర్డు సమావేశంలో ఈ నిర్ణయం తీసుకోకపోతే ఆందోళన బాట పడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బి.మల్లేష్, సహాయ కార్యదర్శి డి.కిషన్ జిల్లా నాయకులు సాయిరెడ్డి, అమూల్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మున్నూరు కాపుల అభివృద్ధి కోసం కృషి చేస్తా

- పంచముఖి మున్నూరు కాపు సంఘంలో సభ్యత్వం తీసుకున్న బాజిరెడ్డి జగన్మోహన్ పటేల్

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 16 (ప్రజాజ్యోతి)

: నగరంలోని వినాయక్ నగర్ లోని పంచముఖి మున్నూరు కాపు సంఘంలో సభ్యత్వం తీసుకున్న బాజిరెడ్డి జగన్ మోహన్ సభ్యత్వం తీసుకున్నారు. సోమవారం పంచముఖి మున్నూరు కాపు సంఘం అధ్యక్ష కార్యదర్శులు మిద్దె రవికుమార్, దారం పోతన్న, కార్యవర్గం ఆధ్వర్యంలో వినాయక నగర్ లోని భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు జగన్మోహన్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి జగన్మోహన్ పటేల్ మాట్లాడుతూ పంచముఖి మున్నూరు కాపు సంఘంలో సభ్యత్వం తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. మున్నూరు కాపులు ఐక్యంగా ఉంటేనే ఏదైనా సాధించగలరని, ప్రతి ఒక్కరూ ఐక్యత కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మున్నూరు కాపులు రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. కాపులంతా ఎలాంటి భేషజాలకు పోకుండా ఒకరికొకరు సహాయ సహకారం అందించుకున్నపుడే కులం అభివృద్ధి చెందుతుందన్నారు. పంచముఖి మున్నూరు కాపు సంఘంలో 105 మంది సభ్యులు అన్నదమ్ముల వలె కలిసిమెలిసి ఉండడం తనను ఆకర్షించిందన్నారు. పంచముఖి మున్నూరు సంఘంతో పాటు, అన్ని సంఘాల అభివృద్ధిని తాను ఆకాంక్షిస్తున్నానన్నారు. అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారి మిద్దె రవికుమార్, దారం పోతున్న, కర్క రమేష్ లు మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం మాజీ ఆర్టీసీ చైర్మన్, మాజీ రూరల్ ఎమ్మెల్యేబాజిరెడ్డి గోవర్ధన్ తనయుడు బాజిరెడ్డి జగన్మోహన్ పటేల్ ను సంఘ సభ్యత్వం తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు. పంచముఖి మున్నూరు కాపు సంఘం గురించి తనకు ముందే తెలుసని, అన్నదమ్ముల వలె కలిసి మెలిసి ఐక్యతతో ఉండటం అభినందనీయం అని చెప్పడంతో పాటు సంఘంలో సభ్యత్వం తీసుకున్నందుకు ఆయనకు సాదర స్వాగతంతో పాటు శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కర్క రమేష్, గౌరవ అధ్యక్షులు ఆకుల శ్రీశైలం, ముఖ్య సలహాదారులు హరిదాస్ సాయి రెడ్డి, వైసాక్షి సంతోష్, ఉపాధ్యక్షులు ముకుందం శ్రీనివాస్, పెద్ద కాపులు ధర్మేందర్, జగదీష్, మారుతి, సహాయ కార్యదర్శి రఘునందన్, ప్రచార కార్యదర్శి సంతోష్, కార్యవర్గ సభ్యులు ఆకుల తిరుమల్, బొబ్బిలి కిషన్, రవీందర్, శివకుమార్, పంచముఖి మునూరు కాపు సంఘ సభ్యులు పాల్గొన్నారు.




ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణ, ప్రచారం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 16 (ప్రజా జ్యోతి)

తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ 11 నుండి 22 వరకు నిర్వహించనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో విద్యార్థులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని క్రీడా పోటీలను విజయవంతం చేయాలని రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు.ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణ, ప్రచారం, ప్రజల భాగస్వామ్యం తదితర అంశాలపై సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఈ మేరకు సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్, వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలాదేవి, కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి రంగ వెంకటేశ్వర్ గౌడ్, జిల్లా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.వెంకట్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సౌజన్య, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహించే ప్రాంతాల్లోని పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు, యువతీ యువకులు పెద్ద సంఖ్యలో క్రీడా పోటీలను ప్రత్యక్షంగా వీక్షించి క్రీడాకారులను ప్రోత్సహించాలని సూచించారు. తద్వారా యువతలో క్రీడల పట్ల ఆసక్తి, క్రీడా స్ఫూర్తి మరింత పెంపొందుతాయని తెలిపారు.జాతీయ స్థాయి క్రీడా పోటీలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, యువతలో క్రీడా సంస్కృతిని పెంపొందించేందుకు విద్యాశాఖ, క్రీడాశాఖ, ఇతర సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని మంత్రి కోరారు.





రైతుల భూ సమస్యల పరిష్కారానికి భూ సర్వే

గూడెం, తిమ్మక్‌పల్లి గ్రామాల్లో భూముల వివరాల పరిశీలన

కామారెడ్డి రూరల్, నవంబర్ 16 (ప్రజాజ్యోతి)

కామారెడ్డి మండల పరిధిలోని గూడెం, తిమ్మక్‌పల్లి గ్రామాల్లో రెవెన్యూ అధికారులు భూ సర్వే నిర్వహించారు. గ్రామాల్లో భూములకు సంబంధించిన వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ సర్వే ప్రక్రియ చేపట్టారు. రైతులకు సంబంధించిన భూముల హద్దులు, సరిహద్దులు, భూ వివరాలను పరిశీలించి అవసరమైన సమాచారాన్ని సేకరించారు.భూములకు సంబంధించిన సమస్యలను గుర్తించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా సర్వే నిర్వహించడమే లక్ష్యంగా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా రైతులు తమ భూములకు సంబంధించిన వివరాలను అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గూడెం గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్, తహసీల్దార్ హేమ బిందు, సర్వేయర్ నవనీత్, జీపీఓ ప్రభాకర్, వార్డు సభ్యుడు శ్రీనివాస్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఆసుపత్రి ముందు మోకాళ్లపై నిరసన - ఎఐసీయుసి ఆధ్వర్యంలో

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 16 (ప్రజా జ్యోతి)

కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ముందు మోకాళ్లపై నిరసన తెలిపిన కార్మికులు రెండవ రోజు సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు సుప్రీంకోర్టు జీవో ప్రకారం వేతనాలు ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా ఆస్పత్రి కార్మికులు సెక్యూరిటీ గార్డ్ పేషెంట్ కేర్ శానిటేషన్ కార్మికులకు కనీస వేతనాలు 26,000/- ఇవ్వాలని రెండో రోజు ఆసుపత్రి ముందు మోకాలపై నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు పి. బాలరాజు,మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు దశరథ్, మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలు అవుతున్న కనీస వేతనాలు గత కాంట్రాక్టర్ వేతనాలతో ప్రభుత్వాలు కొనసాగిస్తున్నారని ఇప్పటికైనా నూతన టెండర్లలో సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కాంటాక్ట్ విధానాన్ని రద్దుచేసి కార్మికులకి పని ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. లేని యెడల సుప్రీంకోర్టు జీవో ప్రకారం వేతనాలు ఇవ్వాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు పి బాలరాజు మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఎల్ దశరథ్ మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆసుపత్రి కార్మికులు ఈ కార్యక్రమంలో సునీత, పా జియా. రాములు, నర్సింలు, లక్ష్మి, రఫిక్, రజిత, వాసవి, సత్యం, రాజయ్య, పద్మ, వెంకటలక్ష్మి, సావిత్రి, దశరథ్,గంగాధర్,కనక లక్ష్మి, విజయ పద్మ, స్రవంతి, భాస్కర్, సావిత్రి, సతీష్ ,అర్జున్, పాల్గొన్నారు.



సెపక్ తక్రాలో సత్తాచాటిన పోతంగల్ కలాన్ విద్యార్థులు

రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి నిజామాబాద్ జట్టుకు ద్వితీయ స్థానం

గాంధారి, నవంబర్ 16 (ప్రజాజ్యోతి)

రాష్ట్రస్థాయి సెపక్ తక్రా పోటీల్లో గాంధారి మండలం లోని పోతంగల్ కలాన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. జనగామ జిల్లా దామరంచలో ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు నిర్వహించిన 70వ తెలంగాణ రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ సెపక్ తక్రా పోటీల్లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జట్టు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు .ఈ పోటీల్లో పోతంగల్ కలాన్ ఉన్నత పాఠశాలకు చెందిన సాత్విక, హరిస్మిత, కవితలు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి అద్భుతమైన ఆటతీరును కనబరిచారు. వీరి ప్రతిభతో జిల్లా జట్టు రెండో స్థానంలో నిలిచిందని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నాగరాజు తెలిపారు.విద్యార్థులు సాధించిన విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.రంగారావు, కామారెడ్డి జిల్లా సెక్రెటరీ శ్రీధర్, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ అనుశ్రీ-బాల్‌రాజ్, ఉపసర్పంచ్ సంజీవ్‌రెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు సాబెర్, గ్రామస్తులు విద్యార్థులను అభినందించారు.



బిజెపి లింగంపేట మండల కార్యవర్గ విస్తరణ

ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 16

లింగ పేట మండల బిజెపి పార్టీ కార్యాలయంలో ఈరోజు మండల కార్యవర్గ విస్తరణ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా కార్యదర్శి హోటల్ శ్రీనివాస్ గారు రావడం జరిగింది ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం రానున్న స్థానిక ఎంపిటిసి జెడ్పిటిసి ఎన్నికల దృష్టి కోణంతో మండల పార్టీల యొక్క బలోపేతానికి మరియు తెలంగాణ రాష్ట్రంలో అధికారం దిశగా బిజెపి పార్టీ పావులు కదుపుతున్న విషయం మండలంలోని ప్రజలకు తెలియజేయాలని పార్టీ బలోపేతానికి కార్యకర్తలు అందరూ మమేకమై కృషిచేసి పార్టీని ఉన్నత స్థాయిలో ఉంచాలని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా గెలుపు బిజెపి దే కావాలని వారు ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొల్లారం క్రాంతికుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు జక్కని దత్తు రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు రామచందర్, మండల ప్రధాన కార్యదర్శి ఆకుల విష్ణువర్ధన్, మండల ఉపాధ్యక్షులు దురిశెట్టి రవి,మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు తెనుగు మల్లయ్య, బిజెపి సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ వడ్ల ఎల్లేశం, జెడ్పిటిసి కంటెస్టెంట్ కాండేట్ అల్లూరి, వార్డు మెంబర్ తల్వార్ సాయిలు, పారిపల్లి సంతోష్ కుమార్, మేదరి ప్రసాద్, బూత్ అధ్యక్షులు సున్నం రాజు, బొల్లు గణేష్, మహేష్, శ్రీకాంత్, కాశీరాం, ప్రశాంత్, అశోక్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు

- చిన్నమల్లారెడ్డిలో మిషన్ భగీరథ సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై క్షేత్రస్థాయి పరిశీలన
- నీటి వృథా అరికట్టాలి.. విద్యుత్ ఆదా చేయాలి
- అధికారుల సూచనలు

కామారెడ్డి రూరల్, నవంబర్ 16 (ప్రజాజ్యోతి)



వేసవికాలంలో గ్రామ ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఇప్పటి నుంచే పటిష్టమైన ముందస్తు చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ ఏఈ విష్ణువర్ధన్ రావు, గ్రిడ్ ఏఈ విశాల్ సూచించారు. వేసవిలో ప్రతి ఇంటికీ నిరంతరాయంగా సురక్షిత తాగునీరు అందించడమే లక్ష్యంగా గ్రామపంచాయతీ అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.మిషన్ భగీరథ సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా కామారెడ్డి మండలంలోని చిన్నమల్లారెడ్డి గ్రామపంచాయతీని అధికారులు సందర్శించి క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలించారు. గ్రామంలోని మిషన్ భగీరథ నీటి సరఫరా వ్యవస్థ, ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయర్లు (ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు), స్థానిక బోర్లు, మోటార్ల పనితీరును పరిశీలించి నీటి సరఫరాలో ఎదురయ్యే సమస్యలను ముందుగానే గుర్తించాలని సూచించారు.

మోటార్లకు టైమర్లు ఏర్పాటు చేయాలి

గ్రామంలో నీటి వృథాను అరికట్టడంతో పాటు విద్యుత్ వినియోగాన్ని తగ్గించేందుకు సింగిల్ ఫేజ్ మోటార్లకు టైమర్లు ఏర్పాటు చేయాలని అధికారులు సూచించారు. టైమర్ల ద్వారా రోజుకు రెండు గంటలు మాత్రమే నీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దీనివల్ల అవసరానికి మించి నీటిని తోడటం తగ్గడంతో పాటు విద్యుత్ ఆదా అవుతుందని, గ్రామపంచాయతీపై విద్యుత్ బిల్లుల భారం కూడా తగ్గుతుందని వివరించారు.

ప్రత్యామ్నాయ నీటి సరఫరా వ్యవస్థ సిద్ధం చేయాలి

మిషన్ భగీరథ గ్రిడ్ ద్వారా ఏదైనా కారణంతో నీటి సరఫరా నిలిచిపోయినప్పటికీ గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. గ్రామంలోని ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులకు సమీకృత నీటి సరఫరా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని, గ్రిడ్ నీటి సరఫరా నిలిచిపోయిన రోజుల్లో స్థానిక బోర్లు, మోటార్ల ద్వారా ట్యాంకులను నింపి ప్రజలకు తాగునీరు అందించేలా కార్యాచరణ రూపొందించుకోవాలని తెలిపారు.

నీటి పొదుపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

వేసవిలో నీటి లభ్యత తగ్గే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని గ్రామంలో అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. నీటి పొదుపు, విద్యుత్ ఆదా, మోటార్ల నిర్వహణ, ప్రత్యామ్నాయ నీటి సరఫరా వ్యవస్థలపై ఇప్పటి నుంచే ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ స్థాయిలో అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసుకొని వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో గ్రామ సర్పంచ్ భీమయాల లక్ష్మీ రాజు, ఉపసర్పంచ్ కమ్మరి స్వప్న లక్ష్మీ నారాయణ, పంచాయతీ కార్యదర్శి ఆకుల రాజేందర్, గ్రామపంచాయతీ సభ్యులు ప్రవీణ్ రావు, అన్నుల రామ్ కుమార్, ధర్మగౌని భార్గవి ప్రశాంత్, బొల్లిగడ్డ కృష్ణ, ఏలూరు రాజమణి, మహమ్మద్ రుక్సార్ ఫజిల్, గుండ్లపల్లి రజిత మోహన్ స్వామి తదితరులు పాల్గొన్నారు.వేసవిలో తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందస్తు ప్రణాళికతో ప్రతి ఇంటికీ నిరంతరాయంగా సురక్షిత తాగునీరు అందించడమే లక్ష్యంగా చిన్నమల్లారెడ్డి గ్రామపంచాయతీ కార్యాచరణ చేపడుతోంది.

రాష్ట్రస్థాయి వాలీబాల్‌లో పేట్ సంగం విద్యార్థుల సత్తా

విజేతలను అభినందించిన మండల అధికారులు

గాంధారి, నవంబర్ 16 (ప్రజాజ్యోతి)

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో గాంధారి మండలం లోని పేట్ సంగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. సంగారెడ్డి జిల్లా దౌల్తాబాద్‌లో ఈనెల 12 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి జిల్లా తరఫున బరిలోకి దిగిన విద్యార్థులు సత్తా చాటారు. తేజస్విని మొదటి స్థానం సాధించగా, రామ్‌చరణ్ ద్వితీయ స్థానంలో నిలిచాడు. అండర్-17 విభాగంలో సంధ్య యాదవ్ ప్రథమ స్థానం సాధించి పాఠశాలకు గుర్తింపు తీసుకొచ్చారు.విద్యార్థుల విజయాల పట్ల వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్ హర్షం వ్యక్తం చేశారు. విజేతలను మండల తహసీల్దార్ రేణుక చౌహాన్, ఎంపీడీవో రాజేశ్వరరావు, ఎంఈవో శ్రీహరి ప్రత్యేకంగా అభినందించారు. క్రీడల్లో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.



పెట్రోల్ తో నిప్పు అంటించుకుని వ్యక్తి మృతి - ఎస్సై టీ. మురళి


కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 16(ప్రజా జ్యోతి)

రామారెడ్డి మండలంలోని మద్దికుంట గ్రామంలో జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సందర్భంగాపద్మా చంద్రకళ భర్త భానుచందర్ కులం పద్మశాలి పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. తక్షణమే స్పందించిన ఎస్సై టీ మురళి వారి ఇబ్బంది. మృతుడి బాలయ్య(75) కులము పద్మశాలి నివాసము మద్దికుంట ఆరోగ్యం బాగాలేక మతిస్థిమితం సరిగ్గా లేక మా తల్లి బాల్ రాజవ్వ తో గొడవపడినారు ఇట్టి గొడవ మృతుడి కొడుకు స్వామి మరియు మరదలు పవిత్రలు విడిపించడం జరిగింది. తదుపరి అక్కడే ఉన్న పెట్రోల్ తో మృతుడు చిన్న బాలయ్య ఒంటిమీద పోసుకొని నిప్పు అంటించుకొనగా 108 అంబులెన్స్ లో కామారెడ్డి ప్రభుత్వ ఆస్పిటల్ కు తీసుకువెళ్లగా అక్కడ నుండి మెరుగైన చికిత్స నిమిత్తం గాంధీ హాస్పిటల్ హైదరాబాద్ కు అంబులెన్స్ లో తరలించడం అక్కడ సోమవారం సుమారు ఉదయం 3 గంటలకు చనిపోవడం జరిగిందని ఫిర్యాదుదారు తెలపడంతో యేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై టీ.మురళి తెలిపారు.



ఉరి వేసుకుని వ్యక్తి మృతి - ఎస్సై టీం.మురళి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 16 (ప్రజా జ్యోతి)



రామారెడ్డి మండల కేంద్రంలోని ఉప్పల్వాయి గ్రామంలో చోటు చేసుకున్న ఘటన ఫిర్యాదు రాలు మృతుని భార్య భీమని లక్ష్మి(45) కులము చాకలి నివాసము ఉప్పల్ వై గ్రామ నివాసులు తన భర్త భీమనే రాజయ్య (55) నివాసం ఉప్పల్వాయి ఈ నెల 14న ఫిర్యాదురాలు తన భర్తను ఇంట్లోంచి ఫంక్షన్ గురించి ఉదయము రామాయంపేటకు వెళ్ళినారు సాయంత్రం ఐదు గంటలకు ఇంటికి వచ్చేసరికి తన భర్త భీమని రాజయ్య దూలంకు నైలాన్ త్రాడుతూ ఉరి వేసుకుని ఆరోగ్యం బాగా లేనందున మరియు పక్షవాతం వచ్చినందున బాధ భరించలేక ఉరి వేసుకుని చనిపోయినాడు ఇతనికి ఒక కుమార్తె ఒక కుమారుడు కలడు ఉన్నారు.అని స్థానిక ఎస్సై టీ. మురళి తెలిపారు.

30 పడకల హాస్పటల్ నిర్మించాలి - కొరివి నర్సింలు ముదిరాజ్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 16 (ప్రజా జ్యోతి)



బిబిపేట్ మండలం లో 30 పడకల హాస్పటల్ నిర్మించాలని ప్రభుత్వం ని కోరడం జరిగింది. తాజా మాజీ ఎంపీటీసీ కొరివి నీరజ నర్సింలు మాట్లాడుతూ బిబిపేట మండల కేంద్రంలో చుట్టుపక్కల గ్రామాల నుండి యాడవరం తుజాల్పూర్ ఇస్సానగర్ ఉప్పరపల్లి జనగామ మల్కాపూర్ షేర్ బిబిపేట్ కామారెడ్డి మండల పరిధిలోనీ గ్రామాలకు బిబిపేట్ టౌన్ లో ఉన్న హాస్పటల్ ను విస్తరించి 30 పడకల హాస్పటల్ గా నిర్మించాలని తాజా మాజీ ఎంపీటీసీ కొరివి నీరజ నర్సింలు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి ప్రభుత్వం వైద్య ఆరోగ్యానికి సంబంధించిన విషయంలో ఏమాత్రం ఆలోచన చేయకుండా వెంటనే కొత్తగా మరమ్మతులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎవరికీ ఎలాంటి ప్రమాదాలు కాకముందే బిబిపేట మండలంలో సరైన సౌకర్యాలు లేక కామారెడ్డి కి 30 కిలోమీటర్లు, దుబ్బాక 20 కిలోమీటర్లు సిద్దిపేట 40 కిలోమీటర్లు రామాయంపేట 30 కిలోమీటర్లు సిరిసిల్ల 50 కిలోమీటర్లు ఉన్నందున ఎవరైనా స్త్రీలు నార్మల్ డెలివరీ కావాలంటే ఇంత దూరం వెళ్లాల్సి వస్తుంది. అలాగే ఎవరైనా ప్రమాదవశాత్తూ నుండి బయట పడాలంటే ఈ ప్రాంతాలకు వైద్య నిమిత్తం వెళ్లాలంటే అందుబాటులో గవర్నమెంట్ అంబులెన్స్ కూడా లేనందున ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకోలేక మృతి చెందిన సమస్యలు ఉన్నందున దీనిపైన ప్రత్యేక దృష్టి పెట్టి ఏమాత్రం ఆలోచన చేయకుండా ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని తూచా తప్పకుండా అమలు చేయాలని దీనికి ప్రతిపక్షాల పార్టీలు కూడా ప్రభుత్వానికి అనుకూలంగా ఉండి ఆల్ పార్టీ ఎమ్మెల్యేలు ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి 30 పడకల హాస్పటల్ అయ్యే విధంగా చూడాలని ప్రతిపక్షాల పార్టీ నుంచి కూడా మద్దతు కల్పించాలని కొరివి నరసింహులు మాట్లాడుతూ వెంటనే నిధులు మంజూరు చేసి ప్రజలను ఆదుకోవాలని లేని పక్షాన ఇప్పటికీ ఎన్నో ప్రమాదాలు జరిగినందున ఇక పైన ప్రభుత్వం కు ఎన్నోసారి స్టేట్మెంట్లు మరియు రాతపూర్వంగా ఇచ్చినప్పటికీ ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ ఈ యొక్క ప్రాంతం అభివృద్ధికి నోచుకోవడం లేదని ఇప్పటికీ ఎవరు ఆలోచించకపోవడం బాధాకరమైన విషయం ఇప్పటికైనా పంతాలకు పోకుండా ప్రజలకు మేలు చేసే విధంగా చూడాలని వ్యక్తి ప్రమాదవశాత్తు ఉన్నప్పటికీ ఏ జిల్లాకు తీరుకోవాలన్న ఆటోలు సమయానికి దొరకకపోవడంతో మళ్లీ దొరికిన పేదవాళ్లకు డబ్బులు లేక, సరైన వైద్యం లేక హాస్పటల్ తీసుకుపోదామంటే ఆటో చార్జి లేక సమయానికి కూడా ఆటోలు రాక బాధతో దూరంగా ఉన్న జిల్లాలు హుటాహుటిన తీసుకపోయినా అక్కడికి వెళ్లే వరకు గ్యారంటీ లేకుండా మధ్యంతర ప్రాణాలు పోతున్నందన ప్రజా శ్రేయస్సు కోరి అందుబాటులో ఉన్న హాస్పిటల్ ను 30 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దాలని కోరారు.

సర్పంచ్‌ను శాశ్వతంగా పదవి నుంచి తొలగించాలీ

రూ.4 లక్షలకు పైగా డూప్లికేట్ బిల్లుల వ్యవహారంలో

జైలుకు వెళ్లినట్లు ఆరోపణలు..

సర్పంచ్‌పై 10 క్రిమినల్ కేసులు ఉన్నాయని గ్రామస్థుల ఫిర్యాదు

పంచాయతీ రికార్డులు సీజ్ చేయాలి..

కలెక్టర్‌కు ఫరీద్‌పేట్ వార్డు సభ్యులు, గ్రామస్థుల వినతి

కామారెడ్డి రూరల్, నవంబర్ 16 (ప్రజాజ్యోతి)

పాల్వంచ మండలం ఫరీద్‌పేట్ గ్రామ సర్పంచ్ జీడిపల్లి నర్సింహారెడ్డిని తక్షణమే సస్పెండ్ చేయడంతో పాటు, శాశ్వతంగా పదవి నుంచి తొలగించాలని కోరుతూ గ్రామ వార్డు సభ్యులు, బాధితులు, గ్రామస్థులు సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018లోని సెక్షన్ 37(5) ప్రకారం సస్పెండ్ చేయాలని, సెక్షన్ 37(1) ప్రకారం పదవి నుంచి తొలగించే చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు.ఈ సందర్భంగా ఫిర్యాదుదారులు మాట్లాడుతూ.. గ్రామ సర్పంచ్ జీడిపల్లి నర్సింహారెడ్డి గతంలో వైస్ ఎంపీపీగా పనిచేసిన సమయంలో తన భార్య పేరుతో డూప్లికేట్ బిల్లులు సమర్పించి రూ.4,05,036 ప్రభుత్వ నిధులను అక్రమంగా క్లెయిమ్ చేసినట్లు విచారణలో వెల్లడైందని ఆరోపించారు. ఈ వ్యవహారంపై మాచారెడ్డి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా, పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచడంతో 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించి జైలుకు పంపినట్లు తెలిపారు. అంతేకాకుండా ప్రస్తుత సర్పంచ్‌గా కొనసాగుతున్న సమయంలోనూ నిబంధనలకు విరుద్ధంగా రూ.4,35,282 నిధులు దుర్వినియోగం చేసినట్లు డీఎల్‌పీవో విచారణలో తేలిందని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు ఆయన చెక్ పవర్‌పై ఆంక్షలు విధించినట్లు వివరించారు.

సర్పంచ్‌పై 10 క్రిమినల్ కేసులున్నాయని ఆరోపణ

2024 నుంచి ఇప్పటివరకు మూడు జిల్లాల్లో సర్పంచ్‌పై ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ అక్రమాలు, మూగజీవాలపై క్రూరత్వం, మహిళా వార్డు సభ్యులపై దాడులు, అసభ్య పదజాలంతో దూషించడం తదితర ఆరోపణలతో మొత్తం 10 క్రిమినల్ కేసులు నమోదైనట్లు గ్రామస్థులు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. మహిళా ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులపై భౌతిక దాడులు చేయడంతో పాటు హత్య బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ తమకు రక్షణ కల్పించాలని కోరారు.



రికార్డులు ధ్వంసం చేసే ప్రమాదం ఉందని ఆందోళన

సర్పంచ్ రిమాండ్ ముగిసి బెయిల్‌పై బయటకు వస్తే గ్రామపంచాయతీకి సంబంధించిన కీలక రికార్డులు, ఎం-బుక్స్ (ఏం బుక్), ఇతర ఆధారాలను ధ్వంసం చేసే ప్రమాదం ఉందని ఫిర్యాదుదారులు ఆందోళన వ్యక్తం చేశారు. సాక్షులకు ప్రాణహాని ఉందని పేర్కొంటూ పంచాయతీ రికార్డులన్నింటినీ తక్షణమే సీజ్ చేసి భద్రపరచాలని కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు.ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, గ్రామపంచాయతీలో పారదర్శకమైన పాలనను పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫరీద్‌పేట్ గ్రామ వార్డు సభ్యులు, బాధితులు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

కస్తూరిభ హాస్టల్ విద్యార్థినులకు హెచ్.పి.వి టీకా

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 16 (ప్రజా జ్యోతి)

హెచ్పివి టీకా ను కస్తూరిబా హాస్టల్ లో 18 మంది విద్యార్థినులకు సోమవారం ఇంజక్షన్లను ఇవ్వడం జరిగింది. డా. ఎం. సురేష్, మెడికల్ ఆఫీసర్ తెలిపారు. ఈ యొక్క టీకా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించడంలో టీకా ఎంతో ముఖ్యమైనది తెలిపారు.ఈ టీకా కు 14 సంవత్సరాల వయస్సు ఉన్న బాలికలు మాత్రమే ఈ టీకా తీసుకోవడానికి అర్హులు.అర్హత కలిగిన ప్రతి బాలిక తప్పనిసరిగా ఆరోగ్య కేంద్రానికి వచ్చి టీకా తీసుకోవాలని కోరారు. అర్హత కలిగిన బాలికలందరికీ టీకా అందేలా తల్లిదండ్రులు, ప్రజలు సహకరించాలి.టీకా సురక్షితమైనది. సాధారణంగా తీవ్రమైన ప్రతికూల ప్రభావాలు ఉండవు. టీకా గురించి ఉన్న అపోహలను నమ్మకుండా, ఆరోగ్య సిబ్బంది సూచనలను పాటించి అర్హత కలిగిన బాలికలకు టీకా వేయించాలి.టీకా తీసుకుందాం -- గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారిద్దాం. అని తెలిపారు.ఈ కార్యక్రమం లో వైద్య సిబ్బంది రాజమని, శోభ, శ్రీధర్, కస్తూరిభ, హాస్టల్ సిబ్బంది రజిత సిస్టర్ పాఠశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.



అక్షరాల ఆలయం.. విజ్ఞాన విద్యాలయం గ్రంథాలయం!

నిరుద్యోగులకు కొండంత ధైర్యం..

విద్యార్థులకు విజ్ఞాన జ్యోతి

సమాజ మార్పుకు నాంది పలికే

నిశ్శబ్ద విప్లవ కేంద్రం గ్రంథాలయం

కామారెడ్డి రూరల్, నవంబర్ 16 (ప్రజాజ్యోతి)

జి సంఘు గౌడ్ షాబ్దిపూర్ గ్రామం
కామారెడ్డి మండలం గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా కామారెడ్డి మండలం షాబ్దిపూర్ గ్రామానికి చెందిన జి. సంఘు గౌడ్ గ్రంథాలయ ప్రాముఖ్యతను, సమాజ నిర్మాణంలో దాని పాత్రను వివరిస్తూ అక్షరాల ఆలయం పేరుతో చక్కని కవితను రచించారు. ఆ కవిత పాఠకుల కోసం..

గ్రంథాలయం -- ఓ అక్షర కవిత

విజ్ఞానాన్ని భద్రపరిచే దేవాలయం
గ్రంథాలయం..అజ్ఞానపు చీకట్లను పారద్రోలే అక్షరాల నిలయం
గ్రంథాలయం..అసమానతలకు తావులేని ఆధునిక దేవాలయం
గ్రంథాలయం..బానిస సంకెళ్లను తెంచే పదునైన ఆయుధం గ్రంథాలయం..జీవిత గమ్యానికి దారి చూపే దిక్సూచి
గ్రంథాలయం..నిరుద్యోగులకు కొండంత ధైర్యాన్నిచ్చే ఆక్సిజన్ గ్రంథాలయం..కలల సౌధాలను నిర్మించుకునే యువతకు ఆశాదీపం గ్రంథాలయం..కష్టాల కడలిని దాటించే జ్ఞాన నావ గ్రంథాలయం..
కవుల భావాలకు కేంద్ర బిందువు గ్రంథాలయం.. రచయితల ఆలోచనలకు అక్షర రూపం ఇచ్చేది
గ్రంథాలయం..ఆవిష్కరణలకు పునాది వేసే విజ్ఞాన వేదిక
గ్రంథాలయం..మరణం లేని అక్షరాలకు శాశ్వత నిలయం గ్రంథాలయం..
ఆశ్రయించిన వారికి అభయమిచ్చే కల్పతరువు గ్రంథాలయం..విద్యార్థుల విజ్ఞాన వికాసానికి చిరునామా గ్రంథాలయం.. జీవిత ప్రయాణంలో తోడుండే నిజమైన నేస్తం
గ్రంథాలయం..నిశ్శబ్ద గోడల మధ్య నిక్షిప్తమైన మేధావుల మేధస్సు
గ్రంథాలయం..కలలకు రెక్కలు తొడిగే విజ్ఞాన వేదిక గ్రంథాలయం..గతించిన తరాల అనుభవాలను భవిష్యత్తుకు అందించే అద్భుత ఔషధం
గ్రంథాలయం..సకల జనుల ఆరాధ్య జ్ఞాన మందిరం
గ్రంథాలయం..నిరుద్యోగుల ఆశలకు అండగా నిలిచే శరణాలయం
గ్రంథాలయం..తరతరాల చరిత్రను తనలో దాచుకున్న అక్షరాల గని..సమాజ చైతన్యానికి బాటలు వేసే నిశ్శబ్ద విప్లవ కేంద్రం..మనిషిని మనిషిగా తీర్చిదిద్దే మహోన్నత విద్యా మందిరం..అందుకే గ్రంథాలయం అంటే పుస్తకాల నిలయం కాదు..అది ప్రతి ఒక్కరి జీవితాన్ని మార్చే విజ్ఞాన విప్లవం!



జి. సంఘు గౌడ్, షాబ్దిపూర్ గ్రామం,
కామారెడ్డి మండలం.

వీధి కుక్కల స్వైరవిహారం.. ఐదుగురికి గాయాలు

గాంధారి, నవంబర్ 16 (ప్రజాజ్యోతి)

గాంధారి మండల కేంద్రంలో వీధి కుక్కల బెడద రోజురోజుకూ పెరుగుతోంది. సోమవారం ఉదయం మండల కేంద్రంలోని కుమ్మరి గల్లీలో ఓ వీధి కుక్క బీభత్సం సృష్టించింది. అటుగా వెళ్తున్న ధరాబస్తు పుష్పతో పాటు అదే కాలనీకి చెందిన సంధ్య, రాజవ్వ, వెంకుబాయిలపై వరుసగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. కుక్క దాడితో భయాందోళనకు గురైన స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను గాంధారి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన పుష్పను మెరుగైన వైద్యం కోసం కామారెడ్డి ఆసుపత్రికి తరలించారు.మరోవైపు మండలంలోని ఓ గ్రామానికి చెందిన తొమ్మిదేళ్ల బాలికపైనా వీధి కుక్క దాడి చేసింది. వరుస దాడులతో ఆగ్రహించిన స్థానికులు కుక్కను వెంబడించి చంపేశారు. వీధి కుక్కల దాడులతో ప్రజలు, చిన్నారులు ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి వీధి కుక్కల బెడద నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు .

నూతన చేయూత పింఛన్ పత్రాల పంపిణీ - ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 16(ప్రజా జ్యోతి)



రామారెడ్డి మండలం కు సంబంధించిన నూతన చేయూత పింఛన్ మంజూరి పత్రాల పంపిణీ కార్యక్రమం స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు చేత ఎల్లారెడ్డి కాంసెన్సీకి సంబంధించి అశోక్ గార్డెన్ మర్కల్ చౌరస్తా నందు మంగళవారం ఉదయం 11 గంటలకు కలదు కావున నూతన చేయూత పింఛన్ మంజూరైన లబ్ధిదారులు పంపిణీ కేంద్రానికి సకాలంలో రావాల్సిందిగా తెలుపడం జరిగింది.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి! విద్యార్థులకు పోలీసుల అవగాహన.. పాటలు, మాటలతో కళాజాత ప్రదర్శన

సదాశివనగర్, నవంబర్ 16 (ప్రజాజ్యోతి):

ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం పద్మాజీవాడి గ్రామంలోని శ్రీ సాయి విజ్ఞాన్ హైస్కూల్‌లో సోమవారం పోలీస్ కళాజాత బృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీస్ కళాజాత బృందం సభ్యులు పాటలు, మాటలు, ప్రదర్శనల ద్వారా విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. సోషల్ మీడియాను వినియోగించే సమయంలో అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఓటీపీలు ఎవరికీ వెల్లడించవద్దని సూచించారు.సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని వివరించారు. అత్యవసర పోలీస్ సహాయం కోసం 112, మహిళల రక్షణ కోసం షీ టీమ్స్ సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు సంబంధించిన ఫిర్యాదుల కోసం అందుబాటులో ఉన్న హెల్ప్‌లైన్ వివరాలను కూడా విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చెప్పే మంచి విషయాలను పాటించాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండటమే వాటి బారిన పడకుండా ఉండేందుకు ముఖ్యమైన మార్గమని వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాజాత బృందం ఇన్‌చార్జి హెడ్ కానిస్టేబుల్ తిరుపతి, హెడ్ కానిస్టేబుళ్లు శేషారావు, ప్రభాకర్, పోలీస్ కానిస్టేబుల్ రాజేందర్, పాఠశాల కరస్పాండెంట్, చైర్మన్ రవీందర్ రెడ్డి, హెచ్ఎం విష్ణువర్ధన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



6వ వార్డులో చేయూత పింఛన్ మంజూరు పత్రాల పంపిణీ

అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ పత్రాలు అందజేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ ఉమారాణి

కామారెడ్డి రూరల్, నవంబర్ 16 (ప్రజాజ్యోతి)

కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు సరం పల్లి గ్రామంలో నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను సోమవారం పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక కౌన్సిలర్ నిట్టు గంగాధర్, మున్సిపల్ కమిషనర్ పార్వతాలు లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న చేయూత పింఛన్లు ఎంతో ఆసరాగా నిలుస్తాయని పేర్కొన్నారు. నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీవో వినీత్, టీపీవో దేవరాజ్, ఆర్ఓ గోపాల్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ నర్సింహారెడ్డి, గ్రామ అధ్యక్షుడు యూసఫ్, మాజీ సర్పంచ్ చందన రవి, మున్సిపల్ ఉద్యోగులు రాజకుమార్, కాశీరాం, గ్రామ పెద్దలు రవి, భాస్కర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



చిస్తీ లింగేశ్వర ఆశ్రమంలో చోరీకి యత్నం

ప్రజా జ్యోతిలింగంపేట్ నవంబర్ 16

లింగంపేట్ మండలంలోని అయ్యవపల్లి తండా సమీపంలో ఉన్న చిస్తీ లింగేశ్వర ఆశ్రమంలో దుండగులు చోరీకి యత్నించిన ఘటన కలకలం రేపింది. రాత్రి సమయంలో ఆశ్రమంలోకి ప్రవేశించిన గుర్తుతెలియని వ్యక్తులు తాళాలు పగలగొట్టి బీరువాలను ధ్వంసం చేసి, వస్తువులను చిందరవందరగా పడేసినట్లు ఆశ్రమ భక్తులు తెలిపారు.భక్తుల ఫిర్యాదు మేరకు సమాచారం అందుకున్న ఎస్సై దీపక్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఆశ్రమంలో పగలగొట్టిన బీరువాలు, చిందరవందరగా పడేసిన వస్తువులను పరిశీలించారు. అనంతరం క్లూస్ టీమ్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని వేలిముద్రలు, ఇతర ఆధారాలను సేకరించారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆశ్రమంలో చోరీకి యత్నించిన దుండగులను గుర్తించేందుకు పోలీసులు చర్యలు చేపడుతున్నారు.



చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలకు ఏర్పాట్లు పూర్తి

18న గోమాత వైభవం.. 19న కార్తీకమాస వైభవంపై ప్రవచనాలు

కామారెడ్డి రూరల్ నవంబర్ 16 ప్రజా జ్యోతి



స్వామి అయ్యప్ప సేవా సంఘం, శ్రీ అయ్యప్ప అన్నప్రసాద సేవా సమితి, హిందూ బంధువుల ఆధ్వర్యంలో ఈనెల 18, 19 తేదీల్లో ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త డాక్టర్ బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు గురువుగారి ప్రవచన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అయ్యప్ప ఆలయ అధ్యక్షుడు నస్కంటి శ్రీనివాస్, ఉదయ్ గురుస్వామి తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ బుధవారం గోమాత వైభవంపై, 19వ తేదీ గురువారం కార్తీకమాస వైభవంపై చాగంటి కోటేశ్వరరావు స్వామివారి ప్రవచనాలు ఉంటాయని వెల్లడించారు. రెండు రోజులపాటు ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రవచనాల అనంతరం భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.హిందూ బంధువులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై చాగంటి కోటేశ్వరరావు గురువుగారి అమూల్యమైన ప్రవచనాలను విని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో అయ్యప్ప ఆలయ అధ్యక్షుడు నస్కంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గోని శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ పట్నం రమేష్, అన్నదాన సేవా సమితి అధ్యక్షుడు రాజేందర్, నూకల ఉదయ్, పేపర్ శీను, మోటూరి శ్రీకాంత్, కుంభాల రవి యాదవ్, చాట్ల రాజేశ్వర్, చలివేరి మారుతి తదితరులు పాల్గొన్నారు.

పిల్లల ప్రజావాణికి విశేష స్పందన

-148 ఫిర్యాదులు స్వీకరణ

జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు, జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, కామారెడ్డి ద్వారా నిర్వహించిన "పిల్లల ప్రజావాణి కార్యక్రమానికి పిల్లల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమం ద్వారా మొత్తం 148 ఫిర్యాదులు, వినతులు స్వీకరించడం జరిగింది.బాలలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై పిల్లలు తమ ఫిర్యాదులను అందజేశారు. స్వీకరించిన 148 ఫిర్యాదులను సంబంధిత అంశాల వారీగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. బాలల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో, బాలలకు సంబంధించిన సమస్యలను ఎవరైనా నిర్భయంగా అధికారుల దృష్టికి తీసుకురావాలని అధికారులు సూచించారు.బాలల రక్షణ, సంక్షేమం మరియు హక్కుల పరిరక్షణ కోసం జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని, బాలల సమస్యల పరిష్కారంలో ప్రజలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు సంబంధిత శాఖల అధికారులు భాగస్వాములు కావాలని కోరారు.





కాలభైరవ స్వామి

బ్రహ్మోత్సవాల పత్రిక ఆవిష్కరణ

- పత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే మదన్మోహన్ రావు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 16 (ప్రజా జ్యోతి)

రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి– రామారెడ్డి ఇరు గ్రామాలలో కొలువై ఉన్న దక్షిణ కాశీగా పిలవబడుతున్న శ్రీ కాలభైరవ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు నివాసంలో బ్రహ్మోత్సవాల పత్రికలు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది ఈవో ప్రభు రాం చంద్రం గుప్తా, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చింతల శంకర్, అభివృద్ధి కమిటీ సభ్యులు, ఇసన్నపల్లి సర్పంచ్ దోకి లచ్చయ్య, రామారెడ్డి సర్పంచ్ బండి ప్రవీణ్ కుమార్, ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా స్వామివారి బ్రహ్మోత్సవాలను కన్నుల విందుగా జరిపించాలని వేడుకలకు వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కలిగించాలని ఎమ్మెల్యే తెలపడం జరిగింది.



మహిళా సంఘం

భవన నిర్మాణానికి భూమిపూజ

దామరంచలో నిర్మాణ పనులకు శ్రీకారం

బీర్కూర్, నవంబర్ 16 (ప్రజాజ్యోతి):

బీర్కూర్ మండలం దామరంచ గ్రామంలో మహిళా సంఘం కార్యాలయ భవన నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బోయిని శంకర్, ఉపసర్పంచ్ శంకర్ భూమిపూజ చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళా సంఘాలకు ప్రత్యేక కార్యాలయం అందుబాటులోకి రావడం వల్ల సంఘాల సమావేశాలు, ఇతర కార్యకలాపాలను సౌకర్యవంతంగా నిర్వహించుకునేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. మహిళా సంఘాల కార్యకలాపాలకు శాశ్వత వేదికగా ఈ భవనం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు లక్ష్మీనారాయణ, తోటి నారాయణ, హైమద్, నారాయణ, గోపీ తదితరులు పాల్గొన్నారు.



నిజాంసాగర్‌లో నీరున్నా.. రైతులకు క్రాప్ హాలిడేనా?

రబీ సాగుకు నీరివ్వకపోతే రైతుల పరిస్థితి ఏమిటి?

వెంటనే నీటిని విడుదల చేయాలి..

క్రాప్ హాలిడే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

బీఆర్ఎస్ నేత ఎం. శ్రీనివాసరావు డిమాండ్

బాన్సువాడ, నవంబర్ 16 (ప్రజాజ్యోతి):

ప్రాజెక్టులో నీళ్లు పుష్కలంగా ఉన్నాయి.. సాగుకు సిద్ధంగా రైతులు ఉన్నారు.. అయినా పంటలు వేయొద్దంటూ ప్రభుత్వం క్రాప్ హాలిడే ప్రకటించడంపై బీఆర్ఎస్ నాయకుడు ఎం. శ్రీనివాసరావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. నిజాంసాగర్‌లో 9.1 టీఎంసీల నీటి నిల్వ ఉన్నప్పుడు రబీ పంటల సాగుకు నీరు విడుదల చేయకపోవడం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వెంటనే నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రబీ పంటలు సాగు చేయవద్దంటూ ప్రభుత్వం ప్రకటించిన క్రాప్ హాలిడే నిర్ణయాన్ని నిరసిస్తూ సోమవారం కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో రైతులతో కలిసి ఆయన నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం తన నివాసంలో నిర్వహించిన సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ.. నిజాంసాగర్ ప్రాజెక్టులో 9.1 టీఎంసీల నీరు నిల్వ ఉన్నప్పటికీ రైతులను పంటలు వేయవద్దని చెప్పడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు.

రైతుకే క్రాప్ హాలిడేనా?

రైతు కష్టపడి పంట పండిస్తేనే ప్రజలందరికీ అన్నం అందుతుందని, అలాంటి రైతునే సాగుకు దూరం చేయడం బాధాకరమన్నారు. ప్రాజెక్టులో నీరు ఉండి కూడా పంటలు సాగు చేయవద్దని చెప్పడం రైతుల ప్రయోజనాలకు విరుద్ధమని పేర్కొన్నారు. క్రాప్ హాలిడే నిర్ణయంతో రైతులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. రైతుల కష్టాలను గుర్తించి, సాగునీటి విడుదలపై తక్షణమే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రకటనలకే పరిమితం కాకుండా రైతులకు అవసరమైన సమయంలో సాగునీరు అందించాలని స్పష్టం చేశారు.



ఆర్డీఓకు వినతిపత్రం.. నీటి విడుదలకు డిమాండ్

అనంతరం బీఆర్ఎస్ నాయకులు, రైతులు బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాకు చేరుకుని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. అక్కడి నుంచి స్థానిక ఆర్డీఓ కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం అందజేశారు. నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి రబీ పంటల సాగుకు వెంటనే నీటిని విడుదల చేయాలని, ప్రభుత్వం ప్రకటించిన క్రాప్ హాలిడే నిర్ణయాన్ని రద్దు చేయాలని కోరారు. రైతుల సాగు అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని, లేనిపక్షంలో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అంజిరెడ్డి, మోచి గణేష్, హకీం, ఖాదర్‌తో పాటు నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గడ్డం ఇందుప్రియ నియామకం

నాపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించిన నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు

మహిళా కాంగ్రెస్ బలోపేతానికి, మహిళల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా గడ్డం ఇందుప్రియ

కామారెడ్డి,రూరల్ నవంబర్ 16 (ప్రజాజ్యోతి)

తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా తనకు కీలక బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి గడ్డం ఇందుప్రియ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి రాష్ట్రస్థాయి పదవిని కట్టబెట్టిన నాయకత్వం ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ, మహిళా కాంగ్రెస్ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై విశ్వాసం ఉంచి ఇంతటి బాధ్యతాయుతమైన పదవిని అప్పగించిన పార్టీ నాయకత్వానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ మహిళా కాంగ్రెస్‌ను క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడుతానని, మహిళలకు రాజకీయ, సామాజిక రంగాల్లో మరిన్ని అవకాశాలు కల్పించే దిశగా కృషి చేస్తానని పేర్కొన్నారు. పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ, అధిష్ఠానం తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని హామీ ఇచ్చారు.తనపై పార్టీ నాయకత్వం ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, కాంగ్రెస్ పార్టీకి విధేయతతో పనిచేస్తూ మహిళా కాంగ్రెస్‌కు మంచి గుర్తింపు తీసుకువస్తానని గడ్డం ఇందుప్రియ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా టీపీసీసీ ఎస్సీ సెల్ మహిళా కార్యదర్శి పిడుగు మమత, మున్సిపల్ కౌన్సిలర్ తాటి లావణ్య, మాజీ కౌన్సిలర్లు సుగుణ, రంగ మాధవి, నిత్య, శిరీష, గీత, సంధ్య, రత్నమాల, పూర్ణిమ, లలిత, కవిత తదితరులు పాల్గొన్నారు.



బాలికల ఉన్నత పాఠశాలలో

ఘనంగా స్వయంపాలన దినోత్సవం

ప్రజా జ్యోతి,లింగంపేట్ నంబర్ 16

లింగంపేట్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ఉపాధ్యాయులుగా, ప్రధానోపాధ్యాయురాలిగా బాధ్యతలు చేపట్టి తమ ప్రతిభను చాటుకున్నారు.విద్యార్థినులు తరగతి గదుల్లో ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించడంతో పాటు వారి సందేహాలను నివృత్తి చేశారు. ఉపాధ్యాయుల బాధ్యతలు, బోధనా విధానాలు, పాఠశాల నిర్వహణపై అవగాహన పెంపొందించుకున్నారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, బాధ్యతాయుతమైన ఆలోచనా విధానం పెంపొందుతాయని ఉపాధ్యాయులు తెలిపారు. ఉత్తమంగా పాఠాలు బోధించిన విద్యార్థినులకు బహుమతులు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



కబడ్డీ జూనియర్ గర్ల్స్ విభాగంలో జాతీయ శిబిరానికి ఉష ఎంపిక

గాంధారి క్రీడాకారినికి అరుదైన అవకాశం

గాంధారి, నవంబర్ 16 (ప్రజాజ్యోతి)



కబడ్డీ జూనియర్ గర్ల్స్ విభాగంలో గాంధారి మండలానికి చెందిన క్రీడాకారిణి ఉష జాతీయ స్థాయి కబడ్డీ శిక్షణ శిబిరానికి ఎంపికైంది. ఈ విషయాన్ని కామారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సీహెచ్ రాజన్న వెల్లడించారు.జూనియర్ బాలికల విభాగంలో ప్రతిభ కనబరిచిన ఉష జాతీయ శిబిరానికి ఎంపిక కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో నిర్వహించనున్న కబడ్డీ నేషనల్ క్యాంపులో ఉష పాల్గొననుందని తెలిపారు.గ్రామీణ ప్రాంతం నుంచి జాతీయ స్థాయి శిక్షణ శిబిరానికి ఎంపిక కావడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, కమిటీ సభ్యులు ఉషను అభినందించారు.

కామారెడ్డి మండలంలో

281 మందికి కొత్త పింఛన్లు

ఈ నెల 19 నుంచి లబ్ధిదారులకు మంజూరు

అయిన పెన్షన్ పంపిణీ ఎంపీడీవో హెప్సిబా రాణి వెల్లడి

కామారెడ్డి రూరల్, నవంబర్ 16 (ప్రజాజ్యోతి)



కామారెడ్డి మండల ప్రజలకు శుభవార్త. మండల పరిధిలో మొత్తం 281 మందికి నూతనంగా పింఛన్లు మంజూరయ్యాయి. అర్హులైన లబ్ధిదారులకు సామాజిక భద్రత కల్పించే దిశగా ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేసినట్లు ఎంపీడీవో హెప్సిబా రాణి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కొత్తగా పింఛన్లు మంజూరైన 281 మంది లబ్ధిదారులకు ఈ నెల 19వ తేదీ నుంచి మంజూరు అయిన పెన్షన్ పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. సంబంధిత లబ్ధిదారులకు పింఛన్ మంజూరు నూతనంగా పింఛన్లు మంజూరు కావడంతో అర్హులైన పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా లభించనుంది.

వరి సాగుకు సిద్ధమవుతున్న రైతన్నలు

సదాశివనగర్, నవంబర్ 16 (ప్రజాజ్యోతి)

సదాశివనగర్ మండల కేంద్రంతొ పాటు వివిధ గ్రామాల్లో ప్రభుత్వం అరుతడి పంటలు వేయాలని చూసిస్తున్న రైతులు మాత్రం వరిసగు కు మొగ్గు చూపుతున్నారు. అరుతుడి పంటలు పండించిన పంటలను ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేయాలి 10 క్వింటాళ్ల పంటలను పండించిన రైతన్న నుంచి కొనడం కన్నా పండించిన అరుతడి పంటలను మొత్తం కొనుగోలు చేయాలని అంటున్నారు. వరి పంటలను పండించేందుకు రైతన్నలు ఆసక్తి చూపుతూ గ్రామాల్లో విత్తనాలు విత్తెందుకు సిద్ధం చేస్తున్నారు.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967

కవితక్కకు భిక్కూర్ టోల్‌గేట్ వద్ద ఘన స్వాగతం

తెలంగాణలో బడుగు, బలహీన వర్గాలకు కవితక్కతోనే న్యాయం జరుగుతుంది

రానున్న రోజుల్లో తెలంగాణలో టీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం

ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి ఎదురుగట్ల సంపత్ గౌడ్

కామారెడ్డి రూరల్, నవంబర్ 16 (ప్రజాజ్యోతి)

తెలంగాణ రక్షణ సేన చీఫ్ కవితక్కకు భిక్కూర్ టోల్‌గేట్ వద్ద తెలంగాణ రక్షణ సేన ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి ఎదురుగట్ల సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ఘన స్వాగతం పలికారు. నిజామాబాద్ పర్యటనకు వెళ్తున్న కవితక్కను భిక్కూర్ టోల్‌గేట్ వద్ద కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు.అనంతరం ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి ఎదురుగట్ల సంపత్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలో బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే కవితక్క నాయకత్వం ఎంతో అవసరమని అన్నారు. ప్రజల సమస్యలపై పోరాటం చేస్తూ, సామాజిక న్యాయం కోసం కృషి చేస్తున్న కవితక్కతోనే అణగారిన వర్గాలకు న్యాయం జరుగుతుందనే విశ్వాసం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో తెలంగాణలో టీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సదాశివనగర్ మండల అధ్యక్షుడు సాయగౌడ్, లింగంపేట్ మండల అధ్యక్షుడు సాయిరాం, జిల్లా యువజన అధ్యక్షుడు జైల్ సింగ్, గాంధారి మండల అధ్యక్షుడు కృష్ణమూర్తి, మోసర్ల శ్రీకాంత్ రెడ్డి, తాడ్వాయి సీనియర్ నాయకుడు సంతోష్, సదాశివనగర్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు శివ, రాము, వినోద్, టీఆర్ఎస్ సదాశివనగర్ మహిళా అధ్యక్షురాలు సంధ్య, రామారెడ్డి మహిళా అధ్యక్షురాలు లత, గాంధారి మహిళా అధ్యక్షురాలు సునీత, లింగంపేట్ మహిళా అధ్యక్షురాలు సావిత్రి, వడ్ల లత, కుమ్మరి గంగమణి తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలను పరామర్శించిన

టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు కవిత

ఇందల్వాయి(ప్రజా జ్యోతి) నవంబర్. 16:

ఇందల్వాయి మండల కేంద్రంలోని దేవిగాడ్ గ్రామపంచాయతీ పూజారి శివరాం మహారాజ్ తల్లి స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు కవిత వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం మాజీ ఎంపీపీ రమేష్ నాయక్ కుటుంబాన్ని కూడా కవిత పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి, అధైర్యపడవద్దని, కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ వారికి మనోధైర్యం కల్పించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.





గత పదేళ్లలో కాగితాలకే పరిమితమైన పింఛన్లు: ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి

ఇది మీ ప్రభుత్వం మీకోసమే పనిచేస్తుంది

- నిజామాబాద్ రూరల్ మండలంలో 465 మందికి చేయూత పింఛన్ మంజూరు పత్రాల పంపిణీ

- ప్రజాపాలనలో అమలు చేస్తున్నాం

- దివ్యాంగులకు నెలకు రూ.4,016, ఇతర అర్హులకు రూ.2,016 చొప్పున పింఛన్

- గుడిసెలు లేని నియోజకవర్గంగా నిజామాబాద్ రూరల్‌ను తీర్చిదిద్దుతాం

- ఈ నెల 19న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

- రైతులు ధాన్యాన్ని రూ.3,000 కంటే తక్కువకు విక్రయించవద్దు..

- ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

నిజామాబాదు రూరల్, ప్రజా జ్యోతి

నిజామాబాద్ రూరల్ మండల పరిధిలో చేయూత పింఛన్ పథకం కింద మంజూరైన పింఛన్ పత్రాలను 465 మంది లబ్ధిదారులకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి పంపిణీ చేశారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం సమీపంలోని ఓ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మొత్తం 465 మంది లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలు అందజేశారు. వీరిలో 253 మంది వితంతువులు, 94 మంది ఒంటరి మహిళలు, 91 మంది దివ్యాంగులు, 27 మంది గీతా కార్మికులు ఉన్నారు. దివ్యాంగులకు నెలకు రూ.4,016, మిగతా అర్హులైన లబ్ధిదారులకు నెలకు రూ.2,016 చొప్పున ప్రభుత్వం పింఛన్ అందించనుంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి మాట్లాడుతూ.. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పింఛన్లు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని, కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులకు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వారి జీవితాల్లో భరోసా కల్పిస్తోందని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం, దేశ ప్రజల కోసం ప్రాణత్యాగాలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని, ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.గత ప్రభుత్వం చేసిన అప్పులు, ఆర్థిక సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని, ఈ పథకం అమలు కోసం ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి రూ.13 వేల కోట్లకు పైగా చెల్లించిందని వెల్లడించారు. మహిళల ఆరోగ్య భద్రత కోసం ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచామని, అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు అందించడంతో పాటు సన్నబియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు.రైతులతో పాటు గృహ అవసరాల కోసం కూడా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని, ఇళ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులు ఎంతో సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో 6 వేల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసుకున్నామని, భవిష్యత్తులో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాన్ని గుడిసెలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని స్పష్టం చేశారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ పార్టీలకు అతీతంగా, ఎలాంటి పైరవీలకు తావులేకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. రేషన్ కార్డులు, ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం, ఉచిత విద్యుత్ వంటి పథకాలను రాజకీయాలకు అతీతంగా ప్రజలకు అందిస్తున్నామని చెప్పారు. పింఛన్ల మంజూరులో కొంత ఆలస్యం జరిగినప్పటికీ అర్హులైన వారందరికీ తప్పకుండా పింఛన్లు అందిస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ నిధులను ప్రజల సంక్షేమం కోసమే వినియోగిస్తున్నామని పేర్కొన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో వడ్డీలేని రుణాలను అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా రూ.79 వేల కోట్ల వడ్డీలేని రుణాలు అందించామని, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో 150కి పైగా మహిళా సంఘ భవనాలను మంజూరు చేశామని వివరించారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడీ భవనాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, అదనపు తరగతి గదుల నిర్మాణాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. మరో కీలక సంక్షేమ కార్యక్రమంగా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా కల్పించే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ఈ నెల 19న ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.





రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టితో రైతులకు పంటలకు గిట్టుబాటు ధర కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే అన్నారు. ప్రస్తుతం వరి రైతులకు మంచి ధర లభిస్తోందని, ధాన్యానికి రూ.3,000 కంటే తక్కువ ధర పలికే అవకాశం లేదని పేర్కొన్నారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ రూ.3,000 కంటే తక్కువ ధరకు ధాన్యాన్ని విక్రయించవద్దని సూచించారు. మరో రెండు రోజుల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నామని, రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు. రైతును రాజు చేయాలంటే పంటలకు గిట్టుబాటు ధర కల్పించి, రైతు కుటుంబాల్లో ఆర్థిక సంతోషం వెల్లివిరిసేలా చూడాలని అన్నారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని, నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. రెండో పంటగా వరి సాగు చేయకుండా ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఇప్పటికే ఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జలమట్టాలు తగ్గుతున్నాయని, భవిష్యత్తులో నీటి కొరత రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఎల్‌నినో ప్రభావంతో వ్యవసాయ పనులు తగ్గి కూలీలకు ఉపాధి దొరకదనే ఆందోళన అవసరం లేదని, ఉపాధి హామీ పథకం కింద ప్రస్తుతం ఉన్న 100 పనిదినాలను 150 రోజులకు పెంచే దిశగా చర్యలు తీసుకుంటున్నామనిచివరగా, నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గీతా పారిశ్రామిక సహకార కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వి. భుజంగరావు, జెడ్పీ సీఈఓ సాయగౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాగా రెడ్డి, జనార్ధన్, మోహన్, కుమార్ రెడ్డి, యాదగిరి, పొలసాని శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

- ఎమ్మెల్యే మదన్ మోహన్

ఎల్లారెడ్డి, నవంబర్ -16(ప్రజా జ్యోతి)

మైనారిటీ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి, వారు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రోత్సహించడమే లక్ష్యంగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కుట్టు మిషన్లను పంపిణీ చేశారు.సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 200మంది మైనారిటీ మహిళా లబ్ధిదారులకు కుట్టు మిషన్లను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ.. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించడం ద్వారా తమ కుటుంబాలకు అండగా నిలవడంతో పాటు సమాజ అభివృద్ధిలోనూ కీలక పాత్ర పోషించగలరని అన్నారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం, వారి నైపుణ్యాలను ప్రోత్సహించడం ద్వారా వారు స్వశక్తితో ఎదిగేందుకు దోహదపడాలని పేర్కొన్నారు.కుట్టు మిషన్లు మహిళలకు స్వయం ఉపాధి కల్పించడంలో ఎంతగానో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే తెలిపారు. కుట్టుపనిలో నైపుణ్యం ఉన్న మహిళలు ఇంటి వద్దనే పని చేసుకుంటూ ఆదాయం సంపాదించవచ్చని, కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూనే ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని అన్నారు. మహిళలు ఇతరులపై ఆధారపడకుండా స్వయంగా ఆదాయం సంపాదిస్తూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఆమె ఆకాంక్షించారు.మహిళల ఆర్థిక అభివృద్ధికి, స్వయం ఉపాధి అవకాశాల విస్తరణకు అవసరమైన ప్రోత్సాహం అందించడం ముఖ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ప్రభాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్ రాంరెడ్డి, మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, మండల పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా, పట్టణ అధ్యక్షులు సతీష్, కౌన్సిలర్లు గఫ్ఫార్, మహేశ్వరీ విద్యాసాగర్,గాదె తిరుపతి, ఎల్లారెడ్డి సొసైటీ చైర్మన్ నాగం గంగారాం, వెల్లుట్ల సొసైటీ చైర్మన్ కమ్మరి భాస్కర్, నాయకులు, కార్యకర్తలు, మైనార్టీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

